'లక్ష్యం' సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరీశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ : 7093410700

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న
కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు
ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత
'లక్ష్యం' పాత్రికేయ బృందం పరీశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా
సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
జె.మోహన్, జనరల్ మేనేజర్, సెల్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:264 సోమవారం 17-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## భారత రాజ్యాంగం ఎప్పుడూ
# మనుగడ సాగించే జీవ పత్రం

### - సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్


2లో

**అమరావతి,నవంబరు 16 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** భారత రాజ్యాంగం అనేది ఎల్లపుడూ ఒకే లాగా స్థిరంగా, దృడంగా ఉండి పోకుండా పరిస్థితులకు మరియు కాలానుగుణంగా పరిణామం చెందుతూ ఎల్లప్పుడు మనుగడ సాగించే జీవపత్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఆర్టికల్ 368 పొందుపర్చి తద్వారా రాజ్యాంగణ సవరణకు అవకాశాన్ని ఏర్పర్చడం జరిగిందని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని 'ఇండియా అండ్ ది లివింగ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ ఏ 75 ఇయర్స్' అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. భారత రాజ్యాంగం దేశంలో ప్రతి పౌరునికి ప్రసాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, ప్రాథమిక హక్కుల వల్లే చాయ్ వాలా అయిన నరేంద్ర మోదీ దేశ ప్రదాని అయ్యారని, మహారాష్ట్రలో మారుమూల ప్రాంతం నుండి వచ్చిన తాను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కాగలిగానని మరియు చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలిగారన్నారు. తమ స్వస్థలం మహారాష్ట్రలోని అమరావతి అని, సీజేఐగా నా చివరి కార్యక్రమం కూడా అమరావతిలోనే కావడం విశేషమన్నారు. సామాజిక, ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలను పొందుపర్చడం జరిగిందని, ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ అంబేద్కర్ చేసిన ప్రసంగం ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలన్నారు. రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగానికి మొదటి సవరణ చేయడం జరిగిందన్నారు. మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడినప్పటికీ కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ మౌలిక స్వరూపం అనే భావనను తీసుకొచ్చిందన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. మన రాజ్యాంగం నాలుగు స్తంభాలపై నిలబడి ఉందని, ప్రతి పౌరుడుని దృష్టిలో పెట్టుకుని డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్ల కుండా సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించుకునేందుకు మరియు దేశాభివృద్ధికి, ప్రజల సంక్షేమం దృష్ట్యా రాజ్యాంగాన్ని సవరించుకునే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగం అనేది ఒక స్థిరమైన, దృఢవమైన డాక్యుమెంట్ కాదని, కాలానుగుణంగా దాన్ని సవరించుకుంటూ ఎల్లప్పుడూ మనుగడ సాగించే జీవ పత్రమని ఆయన పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే విషంలో రాజ్యాంగణ సరళంగా ఉండాలని, స్వయం ప్రతిపత్తికలిగిన న్యాయ వ్యవస్థకు, ఫెడరల్ స్ట్రక్చర్ మరియు ఇతర ముఖ్యమైన సంస్థలకు సంబంధించి రాజ్యాంగ సవరణ ఎంతో సరళంగా కాకుండా ఎంతో కఠినంగా ఉండాలని అభిప్రాయపడుతూ అందుకు తగ్గట్టుగా ఆయా ముఖ్యమైన అంశాల్లో రాజ్యాంగ సవరణ కఠిన తరం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెచ్ అంబేద్కర్ చేసిన ప్రతిపాన మేరకు ప్రాథమిక హక్కులను పరిరక్షించుకునేందుకు నేరుగా సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని ఆర్టికల్ 32 ద్వారా దేశంలోని ప్రతి పౌరునికి కల్పించడం జరిగిందన్నారు. దేశమే గమ్యంగా పెట్టుకుని ముందకు వెళ్లేటప్పుడు వ్యక్తులు, భావజాలాలు, నాయకులు, పార్టీలు గమ్యాలు అనేవి అసంబద్దమని డా.బి.ఆర్.అంబేద్కర్ పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. 1950 జనవరి 26 నుండి అమల్లోకి వచ్చిన రాజ్యాంగం ప్రకారం తమిళనాడు రాష్ట్రం తొలిసారిగా ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఆ రిజర్వేషన్ ను వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 14 కు విరుద్దంగా ఉందంటూ మద్రాసు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయడం జరిగిందన్నారు. చంపాకరన్ వెర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాస్ మధ్య జరిగిన ఈ వివాదంలో ఎస్సీ రిజర్వేన్ ను సుప్రీం కోర్టు కూడా తప్పుపట్టడం జరిగిందన్నారు. ఇందుకు స్పందిస్తూ అప్పటి దేశ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1951 తొలి రాజ్యాంగ సవరణను ప్రతిపాదిస్తూ ఆర్టికల్ 15 కు సవరణ చేస్తూ వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించారు. అదే విదంగా 1946 నుండి 1950 మధ్య కాలంలో పలు రాష్ట్రాలు వ్యవసాయ సంస్కరణకు సంబంధించి పలు చట్టాలను రూపొందించడం జరిగిందని, వాటి నన్నింటినీ కోర్టుల్లో చాలెంజ్ చేయగా కొన్నింటిని వ్యవతిరేకిస్తూ మరికొన్నింటని సమర్థిస్తూ తీర్పులు రావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఆర్థకల్ 31ఎ మరియు 31 బి లకు సవరణకు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య ఎటు వంటి వివాదాలు ఏర్పడినా, ప్రాథమిక హక్కులకే అదిక ప్రాధాన్యత నివ్వాల్సి ఉంటుందనే విషయాన్ని కూడా స్పష్టం చేయడం జరిగింది. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ బ్రిటీష్ ముష్కర పాల నుండి దేశానికి స్వాంతంత్ర్యాన్ని తీసుకువచ్చేందుకు 1946 డిశంబరు 30 వ తేదీన నిర్వహించిన భారత రాజ్యాంగ సభలో చేసిన తీర్మానం నాంధి పలికిందన్నారు. ప్రాదేశిక ఐక్యత మరియు సమగ్రతతోనే సర్వ సత్తాక మరియు సార్వభౌమత్వ దేశంగా ఏర్పడుతుందని తద్వారా దేశంలోని పౌరులు అందరికీ సామాజిక, ఆర్థిక సమానత్వం, న్యాయం, రక్షణ లభిస్తుందనే విషయంపై దేశప్రజల్లో అవగాహ ఏర్పడిందన్నారు. ఈ తీర్మానం ద్వారా దేశంలోని బడుగు, బలహీన, మైనారిటీ, నిరుపేద, నిరాదారులకు రక్షణ కలుగుతుందనే ఆశాభావం వ్యక్తం అయిందన్నారు. ఇదే స్ఫూర్తితో 1949 నవంబరు 26 న అడాప్ట చేసుకున్న రాజ్యాంగం పీఠికలో ప్రస్ఫుటమైందన్నారు. ప్రాథమిక హక్కుల, ఆదేశిక సూత్రాలు, పలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పిస్తూ 395 ఆర్టికల్స్, 22 భాగాలు, ఎనిమిటి షెడ్యూలతో రూపొందించి భారత రాజ్యాంగం ప్రపంచంలోని పలు ప్రజాస్వామ్యదేశాలల్లోనే ఆత్యుత్తమైన రాజ్యాంగంగా రూపొందిందిన్నారు. దేశ పరిస్థితులు మరియు ప్రజల ఆశలు ఆశయాలకు అనుగుణంగా 1951 తో ప్రారంభం అయిన తొలి రాజ్యాంగ సవరణతో ఇప్పటి వరకూ 106 రాజ్యాంగ సవరణలను చేయడం జరిగిందన్నారు. శంకరీ ప్రసాద్, సర్జన్ సింగ్, గోలక్ నాథ్, కేశవానంద భారత, ఎస్.ఆర్.బొమ్మై వంటి వారి కేసులకు సంబందించి రాజ్యాంగంలో పలు సవరణకు దారితీశాయన్నారు. అదే విధంగా మహిళా రిజర్వేషన్, సెక్స్యువల్ హెరాస్మెంట్ ఎట్ వర్కింగ్ ప్లేస్ ప్రివెన్షన్ అండ్ ప్రొషిబిషన్ రిడ్రసెల్ యాక్టు, క్రిమినల్ లా ఎమన్మెండ్ యాక్టు-2013, లోకాయుక్త యాక్టు, ముస్లిమ్ ఉమెన్ రైట్స్ ఆన్ మ్యారేజ్ యాక్టు తదితర చట్టాల వల్ల రాజ్యాంగానికి పలు సవరణలు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు మధ్య సమతౌల్యత మరియు సమాజంలోని ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ సవరణకు అవకాశం ఉండటం వల్ల భారత రాజ్యాంగం విజయవంతంగా మనుగడ సాగించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పొలిటిక్, డెమొక్రటిక్ సంస్థల కాంబినేషన్, ఇండిపెండెంట్ జ్యుడిషియరీ, ఫ్రీ ప్రెస్, ఫ్రీ మీడియా తరతర అంశాల వల్ల కూడా భారత రాజ్యాంగం విజయవంతంగా మనుగడ కొనసాగుచున్నదన్నారు. అదే విధంగా రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించే విధంగా దేశ ప్రజలు అందరూ ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

## నేషన్ ఫస్ట్ అనే విధానంతో
# ఆలోచించాలి


2లో

- ఛాయ్ వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే భారత రాజ్యాంగమే కారణం
- దేశాభివృద్ధికి జస్టిస్ వంటి వారి గైడెన్స్ అవసరం.
- 75 ఏళ్ల రాజ్యాంగం సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఏపీ హైకోర్ట్ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- హాజరైన సీజేఐ గవాయ్, ఏపీ సీజే ఠాకూర్

**అమరావతి, నవంబర్ 16 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** నేషన్ ఫస్ట్ అనే విధంగానే ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోషల్ ఈక్వాలిటీ, ఎకనామిక్ ఈక్వాలిటీ ఉండే సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం కన్పిస్తోందని... ఈ రకమైన సమానత్వాన్ని సాధించడానికి పబ్లిక్ పాలసీలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలో అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆదివారం సీకే కన్వెన్షన్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయవాదుల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీజేఐ జస్టిస్ గవాయ్, ఏపీ సీజే ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ఛాయ్ వాలాగా జీవితాన్ని ప్రారంభించిన నరేంద్ర మోదీ ప్రధానిగా ఉన్నారంటే అందుకు భారత రాజ్యాంగమే కారణమని అన్నారు. ఇలాంటి సందర్భంలో అంబేద్కర్‌ను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానిగా నరేంద్ర మోదీ అద్భుతమైన పనితీరు కనబరుస్తున్నారని వివరించారు.

**ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయవ్యవస్థే**

సమాజంలో ఏమైనా తప్పిదాలు జరిగితే వాటిని సరిదిద్ది ప్రజాస్వామ్యాన్ని రక్షించేది న్యాయ వ్యవస్థేనని ముఖ్యమంత్రి అన్నారు. 'సోషల్ మీడియా వచ్చాక ప్రతి ఒక్కరూ ఎడిటర్లు అయిపోతున్నారు... వ్యక్తిత్వ హననాలకు పాల్పడుతున్నారని అభిప్రాయపడ్డారు.. వన్ పర్సన్ %-% వన్ ఓట్.. అనేది అంబేద్కర్ ఇచ్చిన వరం. కొన్ని దేశాల్లోని ఓటర్లకు సమాన హక్కులు ఉండవని... ఓటు హక్కు విషయంలో పేద-ధనిక, లింగ బేధాలు లేని దేశంగా భారత్ దేశం ఉందని చెప్పారు. ఓటు విషయంలో ఇంకా పేద-ధనిక తారతమ్యాలు ఉన్నాయని... ఈ అంతరాలను తగ్గించేలా అందరూ ఆలోచన చేయాలని సీఎం సూచించారు. అందరికీ సమాన అవకాశాలు కలిగేలా చేయగలిగితే... ఈ తారతమ్యాలు మాయం అవుతాయని అభిప్రాయపడ్డారు. అందుకే నేను హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రచిస్తున్నామని.. దీనికి అందరి నుంచి సహకారాన్ని కోరుతున్నానని సీఎం చెప్పారు. ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతారని... ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాలని.. వసుధైక కుటుంబం భావన ఉండాలని వివరించారు. అలాగే ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా పరిధులు దాటకుండా ఉండాలని... ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పిందని సీఎం చంద్రబాబు అన్నారు.

**గవాయ్ లాంటి వ్యక్తులు గైడ్ చేస్తూనే ఉండాలి**

'జస్టిస్ బీఆర్ గవాయ్ సీజేఐ స్థాయిలో ఉన్నా... చాలా సింపుల్ గా ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు. సమానవత్వానికి సీజేఐ ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని... చాలా మంచి మనస్సున్న వ్యక్తి జస్టిస్ గవాయ్ అనే చెప్పారు. తన విధి నిర్వహణలో గవాయ్ మంచి తీర్పులు ఇచ్చారని... ప్రజలంతా ఆ తీర్పులు గుర్తు పెట్టుకునేలా ఉంటాయని చంద్రబాబు అన్నారు

## ఏపీ ఆర్థిక పరిస్థితిపై
# జగన్ ఆందోళన

**తాడేపల్లి నవంబర్ 16 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్దంగా ఆర్థిక పరిస్థితి ఉందనిజగన్ తెలిపారు. కాగ్ నివేదికలను ఉటంకిస్తూ వైయస్ జగన్? వివరాలను ఎక్స్‌లో పోస్టు చేశారు. తక్కువ ఆదాయ వృద్ధి, తక్కువ మూలధన పెట్టుబడి, పెరిగి పోతున్న రుణభారం అంటూ వైయస్ జగన్ పేర్కొన్నారు.వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఎక్స్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రమాదకరకరంగా మారింది. కాగ్ విడుదల చేసిన గణాంకాలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. సంపద సృష్టిస్తామంటూ టీడీపీ, జనసేన నేతలు చెప్పిన దానికి విరుద్దంగా పరిస్థితి ఉంది. టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరును గమనిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనపడతాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత పన్ను ఆదాయాల వార్షిక వృద్ధి కేవలం 7.03% మాత్రమే ఉంది. 2025-26లోనైనా రాష్ట్రం ఆర్థికంగా కోలుకుంటుందని చాలామంది ఆశించారు.మీ సిగ్గు లేని ప్రచారాలు ఆపండి! ఏపీ ఆర్థిక పరిస్థితిపై వైయస్ జగన్ ట్వీట్‌కానీ, కాగ్ విడుదల చేసిన గణాంకాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. సొంత ఆదాయాలు ఏమాత్రం పెరగకపోగా, మూలధన పెట్టుబడులు కూడా గణనీయంగా తగ్గిపోతుంది. అయినప్పటికీ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందంటూ ఎలా ప్రచారం చేస్తారు?. 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీ వృద్ధిని 12.02%గా ప్రభుత్వం ప్రకటించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆ వృద్ధిని 17.1%గా లక్ష్యంగా పెట్టుకుంది. కానీ ఫలితాలు దారుణంగా ఉన్నట్లు కాగ్ నివేదికలే తేల్చి చెప్తున్నాయి. సంపద సృష్టి లేకపోవటంతో రాష్ట్రం తిరోగమనంలో ఉంది. కానీ, అభివృద్దిలో వేగంగా పరుగులెత్తుతోందంటూ ఎలా మాట్లాడతున్నారు?' అని ప్రశ్నించారు.

## విశాఖ స్టీల్స్ పై చంద్రబాబు వ్యాఖ్యలను
# వక్రీకరిస్తున్నారు : టీడీపీ అధ్యక్షుడు పల్లా



**అమరావతి, నవంబర్ 16 (లక్ష్యం ప్రధాన ప్రతినిధి) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించేటట్లుగా ప్రతిపక్షాలు మాట్లాడటం తగదు. స్టీల్ ప్లాంట్ నష్టాల్లో ఉన్నదాన్ని కేంద్రం నుండి రాష్ట్రం సుమారు రూ. 14 వేల కోట్లు తీసుకొచ్చింది. వారికి ఆర్థిక సాయం అందించి ఆదుకుంది. దానిపట్ల బాధ్యతగా ఉండాల్సింది మాని లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. బాధ్యతగా తీసుకొచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకోవాలన్న విషయాన్ని పక్కన పెట్టి కార్మికులు ప్లాంట్ ను ఏదో అన్నారని మాట్లాడడం మంచిది కాదు. కష్టపడి కేంద్రాన్ని ఒప్పించి రూ.14 వేల కోట్లల్లో రూ.11 వేల కోట్లు తీసుకురావడం జరిగింది. రాష్ట్రం నుంచి కూడా సుమారు రూ.2,600 కోట్లు ఆర్థిక సాయం అందించడం జరిగింది. 30 శాతం పనులు జరుగుతున్న ప్లాంట్ ని 80 శాతం పనులు జరిగేలా చేశాం. పబ్లిక్ సెక్టార్ లో ఉన్న ఏ ప్లాంట్ అయినా లాభాల్లో నడవాలంటే మేనేజ్ మెంట్, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలి. వైసీపీ నాయకులతో కలిసి కొందరు వ్యాఖ్యల్ని వక్రీకరించి మాట్లాడారు. లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు కృషితోనే ఈ ప్లాంట్ లాభాలబాటలో నడుస్తోంది. కార్మికులు, ప్రజానీకం, స్టీల్ ప్లాంట్ లోని వారందరు గ్రహించాలి. 2000వ సంవత్సరంలో కూడా వాజ్‌పేయి రూ. 1350 కోట్లు తీసుకొచ్చి ప్లాంట్ ను నిలబెట్టారు. రెండోసారి రూ. 1440 కోట్లు తెచ్చి స్టీల్ ప్లాంట్ ను నడపడం జరిగింది. చంద్రబాబునాయుడుగారి గురించి చెడుగా మాట్లాడడం మంచిదికాదు. నేడు స్టీల్ ప్లాంట్ నడుస్తోందంటే ఎన్డీయే కూటమి వలననే అన్న విషయం అందరూ గమనించాలి. అధికారులపై బురద జల్లడం మంచిపద్దతి కాదు. కార్మికులు, యాజమాన్యం, ప్రభుత్వం ఎంత బాధ్యతగా ఉందో ప్రతిపక్షానికి కూడా ఆ బాధ్యత ఉండాలి. లేనిపోని అపోహలు సృష్టించడం మంచిదికాదు. స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వంపై ఉంది. అందులో భాగంగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 11,400 కోట్లు తీసుకుచ్చాం. రాష్ట్ర ప్రభుత్వానికి బాధ్యత ఉంది కాబట్టే ప్రభుత్వం నుంచి నీరు, విద్యుత్, పన్నులు ఇతరత్రా రూపంలో సుమారు 2,600 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. దేశంలో ఏ పబ్లిక్ సెక్టార్ కు కూడా రాష్ట్రం పెట్టిన దాఖలాలు లేవు. ఏపీలో కార్మికులను, నిర్వాసితులను దృష్టిలో పెట్టుకొని విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు ఆ ప్లాంట్ కోసం అహర్నిశలు కష్టపడి కేంద్రం నుంచి నిధులు తేవడం జరిగింది. కావున పబ్లిక్ మనీ పెడుతున్నాం కనుక, ట్యాక్స్ ఫేర్ మనీ పెడుతున్నాం కనుక, ప్రజా ధనాన్ని అందులో వెచ్చిస్తున్నాం. అందరూ బాధ్యతగా ఉండాలి. వక్రీకరించడం సబబుకాదు. కార్మికులను భయాందోళనకు గురిచేయొద్దు. ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు. ఈ ప్రయత్నాలు మానుకోవాలి. ఎంత వక్రీకరించి మాట్లాడినా ప్రజలు విజ్ఞులు కావున అర్థం చేసుకోగలరు. ఎన్డీయే కూటమిపై ప్రజలకు అపార నమ్మకం ఉంది. స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కార్మికులే కాకుండా ప్రతిపక్షం కూడా బాధ్యతగా ఉండాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సమిష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని పల్లా శ్రీనివాస్ వ్యాఖ్యానించారు.

# శంకర్‌విలాస్ ఆర్‌ఓబీపై హైకోర్టు కమిషనర్ పరిశీలన

### గుంటూరులో ఒక్కసారిగా వేడెక్కిన వాతావరణం..!

**గుంటూరు, నవంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :** గుంటూరు నగరంలో శంకర్ విలాస్ వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే పై వంతెన (ఆర్‌ఓబీ) పై వివాదం మళ్లీ ఉత్కంఠకు దారి తీసింది. వంతెన నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదంటూ టాక్స్ ప్లేయర్స్ అసోసియేషన్ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు ఆర్డర్ల మేరకు హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ సోమవార పరిశీలన నిర్వహించారు.కమిషనర్ ఉదయం శంకర్ విలాస్ ప్రాంతానికి చేరుకుని అక్కడి నిర్మాణ పనులు, రోడ్ల విస్తరణ, డిజైన్ మార్పులు, వ్యాపారస్తుల అభ్యంతరాలు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, ఇంజనీర్లు, వ్యాపారులు తమ తమ వాదనలను కమిషనర్‌కు వివరించారు.మేయర్ కోవెలమూడి రవీంద్ర స్పందిస్తూ.. ఈ నేపథ్యంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "శంకర్ విలాస్ వంతెన పనులను కొంతమంది కావాలనే అడ్డుకుంటున్నారు" అని ఆయన ఆరోపించారు.వ్యాపారస్తులతో పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ, కొంతమంది న్యాయవాదులు వారిని రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు."వ్యాపారులు కోరిందే కాదు.. దాని కంటే ఎక్కువ నష్టపరిహారం ఇస్తున్నాం. అయినప్పటికీ పనులను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి" అని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ, ఈ వంతెన గుంటూరు నగర ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారమని, కోఅలిషన్ ప్రభుత్వం చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాలను కొందరు రాజకీయ లాభాల కోసం అడ్డుకుంటున్నారని సూచించారు.శంకర్ విలాస్ ఆర్‌ఓబీ పనుల్లో వస్తున్న అడ్డంకులను తొలగించేందుకు కేంద్ర సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్వయంగా ఫాలోఅప్ చేస్తున్నారని మేయర్ వెల్లడించారు.రైల్వే, మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతూ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారానికి వచ్చేలా మంత్రి ప్రయత్నిస్తున్నారని అన్నారు.

# ఎక్సలెన్స్ కు ప్రతిరూపం రామోజీరావు

- ఈనాడు ఒక యూనివర్సిటీ
- పత్రికే ప్రతిపక్షంగా ప్రజావాణిని వినిపించారు
- 40 ఏళ్ల పరిచయంలో ఏనాడూ చిన్న ఫేవర్ అడగని వ్యక్తి రామోజీ
- తెలుగుభాషకు చేసిన సేవలు చిరస్మరణీయం
- రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను సంరక్షిస్తా
- రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**హైదరాబాద్, నవంబర్ 16: (లక్ష్యం ప్రతినిధి) :** తెలుగుజాతి గర్వించే రామోజీరావు స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రామోజీ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయన్నారు. రామోజీ జయంతి సందర్భంగా ఆ అక్షరయోధుడికి ఘన నివాళులర్పిస్తున్నానని అన్నారు.


2లో

## భారత రాజ్యాంగం ఎప్పుడూ
# మనుగడ సాగించే జీవ పత్రం

**- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్**



(మొదటిపేజీ తరువాయి )

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ భారత సుప్రీంకోర్టు 52 వ ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఎంతో మానవతా వాది అని, సమానత్వం అనేది మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా చూపించే గొప్పమహోన్నత వ్యక్తి అని కొనియారు. పదవీ కాలంలో వీరు ఇచ్చిన పలు తీర్పులు ఎప్పటికి చిరస్థాయిగా నిలచిపోతాయని, అజేయమైన రికార్డుతో గొప్ప వారసత్వానికి తెరలేపి భావితరాల న్యాయ మూర్తులకు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. మహారాష్ట్రలోని అమరావతి వీరి స్వస్థలం అని, యాదృశ్చికంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వారి చివరి కార్యక్రమం అవ్వడం ఎంతో విశేషం అన్నారు. తాను రాజకీయనాయకుడిని కావడం వల్ల తీర్పుల్లో బహీనుడేనని, అయితే ప్రజలకు ఏమి చేయాలనేది తనకు తెలుసని, చట్టప్రకారం వాటిని నెరవేర్చేందుకు న్యాయ వ్యవస్థ నుండి సలహాలను పొందుతుంటానని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ అత్యున్నతమైన గొప్ప రాజ్యాంగాన్ని దేశానికి అందజేశారని, దేశంలోని ప్రతి ఒక్కరికి ఎలాంటి తారతమ్యం లేకుండా ఓటు హక్కును కల్పించారన్నారు. చాలా గొప్పవని భావించిన దేశాల్లో కూడా మొదట్లో మహిళలకు ఓటు హక్కు లేదన్నారు. చాయ్ వాలా దేశానికి గొప్ప ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం ఇచ్చిన హక్కు వల్లే సాద్యమైందని కొనియాడారు. ఇప్పుడు తామంతా ఈ స్థానాల్లో ఉన్నామంటే రాజ్యాంగమే కారణమన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థకు లెజిస్లేటివ్, ఎగ్జిక్యూటివ్, జ్యుడీషియర్ మరియు మీడియా అనేవి నాలుగుమూల స్థంబాలుగా నిలిచాయని, ప్రపంచంలో ఎన్నో ప్రజాస్వామ్య దేశాలు ఉన్నప్పటికీ, వాటిలో 2024 కి 94 కోట్ల ఓటర్లతో ఉత్తమమైన ప్రజాస్వామ్య దేశంగా భారత దేశం నిడవడానికి ఈ నాలుగు మూలస్థంబాలే కారణమన్నారు. ఇటు వంటి మూ స్థంబాలకు ఆదారం రాజ్యాంగం అన్నారు, అటు వంటి గొప్ప రాజ్యాంగాని కలిగిన భారతీయ పౌరులు అందరూ ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. అయితే ప్రజాస్వామ్యం దారి తప్పినప్పుడు న్యాయవ్యవస్థ దాన్ని గాడినపెడుతుందనే విషయాన్ని మనం ఎవ్వరూ మర్చిపోకూడదన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపి హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ రూపకల్పనకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. దేశ ప్రధాని మోదీ కూడా వసుధైక కుటుంబం గురించే మాట్లాడతున్నారని, ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్కర్నీ మన కుటుంబ సభ్యులుగానే భావించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. వసుధైక కుటుంబం భావన ఉండాలి కాని, ఒకరి సార్వభౌధికారంలో వేరే వారు జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన అసరం ఎంతో ఉందన్నారు. ఈ విధానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోవాల్సిన అవసరం కూడా లేదని, ఆపరేషన్ సింధూర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇదే విషయాన్ని ప్రపంచానికి స్పష్టం చేసిందన్నారు.తాను ఎప్పుడూ నిత్య విద్యార్థిగా నేర్చుకుంటూనే ఉంటానని, 1995లో మొదటి సారిగా సీఎం అయినప్పటి నుండి దేశంలో ఎన్నో పబ్లిక్ పాలసీలను చూడటం జరిగిందన్నారు. ప్రపంచంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుంటేనే అభివృద్ధని, 90 వ దశకంలో వచ్చిన ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకుని, ప్రపంచం మొత్తానికి హర్డు వేర్, సాఫ్ట వేర్ నిపుణులను అందంచిన ఘనత దేశం సాదించిందన్నారు. 2014లో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత దేశం నిలిచిందని, వచ్చే ఏడాది మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగాను, 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కాబోతోందనే ఆశాభావాన్ని ఆయనవ్యక్తం చేశారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. మీడియా రంగంలోనూ ఇటీవల చాలా గొప్ప మార్పులు వచ్చాయని, సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ రైటరు, ఎడిటరే నన్నారు. అయితే సోషల్ మీడియాను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం ఎంతో దురదృష్టకర మైన విషయమన్నారు. ఈ సెమినార్ లో స్వాగతోపన్యాసం ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ అడ్వకేట్ కె.చిదంబరం చేయగా, ఏజీ దమ్మలపాటి శ్రీనివాస్ కూడా ప్రసగించారు. గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ చక్రవర్తి, ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మరియు సీనియర్ అడ్వకేట్ కె.చిదంబరం, జనరల్ సెక్రెటరీ సి.సుబోధ్, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు , పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తదితరులు కూడా ఈ సెమినార్ లో పాల్గొన్నారు.

# ఎక్సలెన్స్ కు ప్రతిరూపం రామోజీరావు



(మొదటిపేజీ తరువాయి )

రామోజీ రావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్ లెన్స్ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎక్స్ లెన్స్ కి ప్రతిరూపం రామోజీరావు. సాధారణమైన వ్యక్తి అసాధారణమైన శక్తిగా తయారయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన దేన్నయినా వదులుకున్నారు. రామోజీతో నాది 40 ఏళ్ల అనుబంధం. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన జీవితంలో ఏ వ్యక్తిని చిన్న ఫేవర్ అడగిన సందర్భం లేదు. జనహితం కోసం ఏ పార్టీ నాయకులతోనైనా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. నిఖార్సయిన జర్నలిజంతో తెలుగుభాషకు ఆయన చేసిన చేవలు చిరస్మరణీయం. ఎక్కడ అవినీతి , అన్యాయం జరిగినా తన కలంతో ప్రజల పక్షాన బలంగా పోరాడారు. ప్రతిపక్షాలు లేనప్పుడు ప్రజల తరపున పనిచేసిన ఏకైక వ్యక్తి రామోజీరావు. ప్రతిపక్షం బలహీనంగా ఉంటే తానే అపోజిషన్ గా పనిచేస్తానని చెబుతుండేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ఉన్నత విలువలకు నిదర్శనం ఈనాడు

ఐదు దశాబ్దాలుగా విశేష ప్రజాదరణతో ఈనాడు నడుస్తోందంటే సాధారణ విషయం కాదు. ఈనాడును ఉన్నతమైన విలువలతో రామోజీ రావు స్థాపించారు. సాధారణ వ్యక్తులకు మెరుగైన శిక్షణ ఇచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారు. . మిగిలిన పత్రికల్లో పనిచేసే సిబ్బందికి ఈనాడులో చేసే వారికి తేడా ఉంటుంది. రామోజీ లాంటి వారు పదిమంది ఉంటే సమాజాన్ని మార్చడం సాధ్యమే. ఎంత ఒత్తిడి వచ్చినా విలువల విషయంలో రాజీ పడలేదు. ప్రజాహితం కోసం ప్రభుత్వాలతో పోరాడి మనుగడ సాధించారు. ఆయన నెలకొల్పిన జర్నలిజం స్కూల్లో చదువుకున్న వారు దేశ వ్యాప్తంగా అనేక పత్రికల్లో రాణించారు. 50 ఏళ్ల తర్వాత ఏం చేయాలో ఆయన ఇవాళే ఆలోచిస్తారు. ఆయన దూరదృష్టికి నిదర్శనం రామోజీ ఫిల్మ్ సిటీ. 2 వేల ఎకరాల్లో ఫిల్మ్ సిటీని అత్యద్భుతంగా నిర్మించడం గొప్ప విషయమని సీఎం అన్నారు.

తెలుగుభాషకు రామోజీ ఎనలేని సేవలు

తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు ఎంతో సేవ చేశారు. కొత్త ఇంగ్లీషు పదాలకు ప్రత్యామ్నాయంగా ఆయన ఎన్నో తెలుగు పదాలను సృష్టించారు. రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తాను. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, సేవారంగం, కళలు, సంస్కృతి, యువ ఐకాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మహిళా సాధికారతలో సేవలందించిన విశిష్ట వ్యక్తులకు రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. ఈ రామోజీ అవార్డు భవిష్యత్తులో జ్ఞానపీఠ్, పులిట్జర్ స్థాయికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

# నేషన్ ఫస్ట్ అనే విధానంతో
# ఆలోచించాలి

(మొదటిపేజీ తరువాయి ) గవాయ్ లాంటి వారు దేశాభివృద్ధి కోసం నిరంతరం గైడ్ చేస్తూనే ఉండాలని కోరారు. అమరావతిలో ఈ సదస్సు జరుగుతోంది... సీజేఐ బీఆర్ గవాయ్ కూడా మహారాష్ట్రలోని అమరావతి నుంచే వచ్చారని సీఎం వివరించారు. తాను నేను సీఎంగా, సీజేఐగా గవాయ్, ఏపీ సీజేగా ధీరజ్ సింగ్ ఠాకూర్ ఉన్నామని... మేం మా విధులను రాజ్యాంగబద్ధంగా నిర్వహిస్తున్నాం' అని ముఖ్యమంత్రి అన్నారు.

దేశంలో పెద్దఎత్తున మానవ వనరులు

ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రజల ఆలోచనా విధానం మారిందని.. పరిస్థితులు కూడా మారుతున్నాయని సీఎం చెప్పారు. చాలా దేశాలు యువత లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని.. కానీ భారత దేశానికి అలాంటి సమస్య లేదు. మన దేశంలో పెద్ద ఎత్తున మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని.. భారత దేశాన్ని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలిపేలా ప్రధాని పని చేస్తున్నారని చెప్పారు. 2047 నాటికి ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు ప్రభావం చూపే స్థాయికి చేరుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేయాలనే విధాన నిర్ణయం తీసుకున్నామని... హైదరాబాద్ అభివృద్ధే దానికి నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.









## 75 ఏళ్ల భారత రాజ్యాంగపై జరిగిన సదస్సులో ఏపీ హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ...

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత చాలా మైలురాళ్లు అధిగమించాం.

-నాడు భారత దేశాన్ని బ్రిటిష్ పరిపాలించినా.. భారతీయులకు జవాబుదారీతనంగా ఉండేవారు కాదు.

-భారతీయ సంపదను దోపిడీ చేయడంతోపాటు... అణిచివేతకు గురి చేసేలా నాటి బ్రిటిష్ పాలకులు వ్యవహరించారు. అందుకే రాజ్యాంగం గురించి, స్వేచ్ఛ, స్వాంతంత్ర్యం కోసం పెద్ద ఎత్తున పోరాటం జరిగింది.

-భావోద్వేగ సమయంలో సొంత రాజ్యాంగం రూపకల్పన జరిగింది.

ప్రజలందరికీ సమాన అవకాశాలు, జవాబుదారీతనం ఉండేలా రాజ్యాంగాన్ని రూపొందించారు.

-పేదలకు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు వివిధ అంశాల్లో రక్షణ కల్పించేలా రాజ్యాంగాన్ని రాశారు.

-ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించారు.

-జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య భావన, సోషల్ ఇంటిగ్రేషన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ రచన చేశారు.

-395 ఆర్టికల్స్, 22 పార్టులు, 8 షెడ్యూళ్లతో రాజ్యాంగాన్ని రచించడంతో పాటు... సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా సవరణలు చేసుకునే అవకాశాన్ని కల్పించారు.

-రాజ్యాంగానికి 1951 సంవత్సరంలో తొలి సవరణ చేస్తే.. ఇప్పటి వరకు 106 రాజ్యాంగ సవరణలు జరిగాయి.

-శంకరీ సింగ్, గోలక్ నాథ్, సజ్జన్ సింగ్, ఎస్సార్ బొమ్మై, కేశవానంద భారతీ వంటి కేసులు రాజ్యాంగంలో కీలక ఘట్టాలుగా నిలిచాయి.

-మహిళా రిజర్వేషన్ల చట్టం, వర్క్ ప్లేసులో మహిళలపై వేధింపుల నిరోధక చట్టం, లోకాయుక్త చట్టం ఇలాంటి వాటి ద్వారా న్యాయ వ్యవస్థలో మార్పులు వచ్చాయి.

# సతీష్‌కుమార్‌ది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే



తాడేపల్లి: (లక్ష్యం ప్రధాన ప్రతినిధి)

టీటీడీ మాజీ అసిస్టెంట్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ (ఏవీఎస్ఓ) సతీష్‌కుమార్‌ది ముమ్మాటికీ ప్రభుత్వం చేసిన హత్యేనని, పరకామణి చోరీ కేసులో వైయస్ఆర్‌సీపీ నాయకుల పేర్లు చెప్పాలని ఆయన్ను మానసికంగా వేధించి చనిపోయేలా ప్రేరేపించారని ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సతీష్‌కుమార్ కేవలం ప్రభుత్వ వేధింపులతోనే మరణిస్తే, దాన్ని హత్యగా ప్రచారం చేస్తూ, వైయస్ఆర్‌సీపీ నేతలను నిందిస్తున్నారని ఆక్షేపించారు. ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఇంకా ఏం మాట్లాడారంటే..:

**వీటన్నింటికీ సమాధానం ఉందా?:**

టీటీడీ మాజీ ఏవీఎస్ఓ మరణం వెనక ఎన్నెన్నో సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. గురువారం సా. 7 గం.కు ఇంటి నుంచి బయల్దేరిన వ్యక్తి అర్ధరాత్రి 12 గం.కు రైల్వే స్టేషన్ చేరుకున్నాడు. మరి మధ్యలో 5 గంటల్లో ఏం జరిగింది? అర్ధరాత్రి దాదాపు 12.30 గం.కు రాయలసీమ ఎక్స్‌ప్రెస్ ఎక్కిన సీఐ సతీష్‌కుమార్, గంట తర్వాత తాడిపత్రికి సమీపంలో శవమై కనిపించాడు. ఈ గంటపాటు ఏం జరిగిందో విచారణ చేయలేదు. అయినా వీపుపై గొడ్డలితో నరికినట్టు వైద్యుల ధ్రువీకరించారంటూ ఎల్లో మీడియా, టీడీపీ సోషల్ మీడియాలో ప్రచారం చేశారు.

ఒక ఏసీ బోగీలో ఉన్న ఒక వ్యక్తిని గొడ్డలితో నరికి చంపుతుంటే టీసీ కానీ, తోటి ప్రయాణికులు కానీ అడ్డుకోలేదా? కనీసం చూడలేదా?. ఎక్కడ ఆయన మరణం ప్రభుత్వానికి చుట్టుకుంటుందోనన్న భయంతోనే హత్య పేరుతో ఒక కట్టుకథను ప్రచారంలోకి తెచ్చారు. హడావిడిగా పోస్టుమార్టమ్ చేశారు. ఆయన భార్య ఫోన్ తీసుకున్నారు. ఆమెతో ఎవరూ మాట్లాడకుండా కట్టడి చేస్తున్నారు. ఇదంతా ఎందుకు?

**చంద్రబాబుది మాఫియా ప్రభుత్వం:**

నేరాలపై ఫిర్యాదు చేసిన వారినే నేరస్తులుగా చిత్రీకరిస్తూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఒక మాఫియా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడు. రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అబద్ధాన్ని నిజం చేసే ప్రయత్నంలో ఎంతోమంది నిజాయితీతో పనిచేసిన అధికారుల జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుకుంటోంది. దేశంలో ఎక్కడా ఇలాంటి పాలన ఉండదు.

జత్వానీ కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు గారిని 50 రోజులపాటు జైల్లో అక్రమంగా నిర్బంధించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన జేఎస్‌డబ్ల్యూ కంపెనీ యజమానిని హనీట్రాప్ చేసి వేధించాలని చూసిన జత్వానీ అనే కిలాడీ బారి నుంచి కాపాడటం ఆయన చేసిన నేరమా? మార్గదర్శి చిట్‌ఫండ్ స్కామ్‌ని వెలికితీసినందుకు అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ 80 రోజులకుపైగా జైల్లో ఉన్నారు. రఘురామకృష్ణంరాజు కేసులో దర్యాప్తు అధికారిగా ఉన్న విజయపాల్‌ని 78 రోజులు అక్రమంగా జైల్లో నిర్బంధించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నడుపుతున్నామని చెప్పుకుంటూ ట్రబుల్ ఇంజిన్ సర్కార్‌ని నడిపిస్తున్నారు. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై నిలువెల్లా ద్వేషంతో కక్ష రాజకీయాలు చేస్తున్నారు.

మరోవైపు వ్యవస్థలను నిర్వీర్యం చేసి ప్రభుత్వ సంపదను యథేచ్ఛగా దోచుకుంటున్నారు. మట్టి, ఇసుక, బూడిద, మద్యం, మైనింగ్ పేరుతో ఎక్కడికక్కడ విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులకు కప్పం కట్టకపోతే ఏ వ్యాపారం సాగనివ్వడం లేదు. ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే ప్రభుత్వాన్ని ఊదేస్తుందన్న మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు మాటలని చంద్రబాబు ఎప్పుడో గుర్తించాడు. అందుకే నోరెత్తితే మా పార్టీ నాయకుల మీద అక్రమ కేసులు పెడుతున్నారు.

**ఆధారాలే లేకుండా హత్య అని టీడీపీ ప్రచారం:**

టీటీడీ మాజీ ఏవీఎస్ఓ సతీష్‌కుమార్ తాడిపత్రి చేరువలో కోమలి వద్ద రైలు పట్టాలపై అనుమానాస్పదంగా మృతి చెంది కనిపించారు. పరకామణి చోరీ వ్యవహారంలో లోక్‌అదాలత్‌లో కేసు రాజీ చేసుకోవడమే నేరమన్నట్టు సిట్ అధికారులు విచారణ పేరుతో సతీశ్‌కుమార్‌ను వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ కేసులో వైయస్ఆర్‌సీపీనాయకులను అక్రమంగా ఇరికించడమే లక్ష్యంగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం అందుకనుగుణంగా నాయకుల పేర్లు చెప్పమని వేధించారు. ఈనెల 6న విచారణకు హాజరైన సతీశ్‌కుమార్ పక్కన ఒక రౌడీషీటర్‌ను కూర్చోబెట్టి మరీ విచారించారంటే వైయస్ఆర్‌సీపీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత పగపెంచుకుందో అర్థమవుతుంది. ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వేధించి పోస్టింగ్ లు ఇవ్వకుండా ఏడాదిన్నరగా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోంది. అలాంటిది సీఐ స్థాయిలో ఉన్న సతీశ్ కుమార్ ఈ వేధింపులను, సిట్ చేస్తున్న ఒత్తిడిని తట్టుకోలేకపోయాడు. ఈ నేపథ్యంలో ఈనెల 14న మరోసారి విచారణకు హాజరుకావాల్సి ఉండగా రైల్లో వెళుతుండగా అనుమానాస్పద స్థితిలో చనిపోతే, ఆయన్ను హత్య చేశారని దుష్ప్రచారం చేస్తున్నారు.

సతీశ్‌కుమార్‌ని అడ్డం పెట్టుకుని వైయస్ఆర్‌సీపీ నాయకులను పరకామణి కేసులో ఇరికించాలన్న కుట్ర విఫలం కావడంతో హత్య పేరుతో ఈ కొత్త కట్టుకథను రచించి ఎల్లో మీడియా, సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. లిక్కర్ కేసులో వైయస్ఆర్‌సీపీ నాయకులను అక్రమంగా జైలుకు పంపినట్టుగానే సతీశ్ కుమార్ మరణంపైనా కట్టుకథలు ప్రచారం చేస్తున్నారు.

**పార్టీ కార్యాలయంపై దాడి హేయం:**

వైయస్ఆర్‌సీపీ నాయకుల మీద దాడులు, అక్రమ కేసుల నుంచి చివరికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల మీద దాడుల వరకు పరిస్థితి వచ్చింది. హిందూపురం వైయస్ఆర్‌సీపీ కార్యాలయం మీద దాడి చేసి విధ్వంసం సృష్టించారు. సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో టీడీపీ గుండాలు రెచ్చిపోతున్నారు. ఎవరెంత రెచ్చిపోయినావైయస్ఆర్‌సీపీ నాయకుల ఆత్మస్థైర్యాన్ని అణచలేరు.

**పాలన చేతకాక డైవర్షన్ పాలిటిక్స్:**

రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయి. కూటమి నాయకులంతా దోచుకునే పనిలో నిమగ్నమైపోయారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పీఏ సురేశ్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ మధ్య తగాదాతో రూ.350 కోట్ల విలువైన భూదోపిడీ వ్యవహారం వెలుగుచూసింది. విశాఖలో తెలుగుదేశం పార్టీ నాయకుడికి చెందిన కోల్డ్ స్టోరేజ్‌లో 189 టన్నుల గోమాంసం నిల్వలు డీఆర్ఐ అధికారులు పట్టుకుంటే, సనాతన ధర్మ పరిరక్షకుడిగా ప్రచారం చేసుకునే పవన్ కళ్యాణ్‌కి చీమకుట్టినట్టు కూడా లేదు. పని చేయకుండా జీతాలు తీసుకుంటున్నారని విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల మీద నోరుపారేసుకున్న చంద్రబాబుకి.. పవన్‌కళ్యాణ్, నారా లోకేశ్ ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ చేస్తున్న జల్సాలు కనిపించడం లేదా? మాజీ మంత్రి పెద్దిరెడ్డి అక్రమ ఆస్తులంటూ వీడియోలు తీసి సోషల్ మీడియాలో పోస్టు చేస్తే, గంటల్లోనే అధికారులు పవన్‌కళ్యాణ్ గాలి తీసేశారు. ఇదే పవన్ కళ్యాణ్‌కి చంద్రబాబు నివాసం ఉంటున్న కరకట్ట అక్రమ కట్టడం కనిపించలేదా? అటవీ సంపదను పరిరక్షిస్తానని చెప్పుకునే పవన్‌కళ్యాణ్ నా నియోజకవర్గంలోని గంజివారిపల్లె అటవీ రేంజ్‌లో గుప్తనిధుల కోసం జేసీబీలను తీసుకెళ్లి విపరీతంగా తవ్వకాలు చేస్తున్నారని చెప్పినా పట్టించుకున్న పాపానపోలేదు. వీటన్నింటి నుంచి దృష్టి మళ్లించడం కోసం ఎప్పటికప్పుడు ఏదో ఒకటి దుష్ప్రచారం చేస్తూ, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వివరించారు

# యువతను నమ్మించి మోసం



విశాఖ:(లక్ష్యం ప్రధాన ప్రతినిధి)

సీఎం చంద్రబాబుకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ కౌంటర్ ఇచ్చారు. గతంలో మూడు సార్లు ఇలానే సీఐఐ సదస్సులు నిర్వహించారు. 2014-19 మధ్యలో లక్షకోట్లు పెట్టుబడులు వస్తాయని నమ్మించారు. మొత్తం మీద 35వేలకోట్లు మాత్రమే రూపాంతరం చెందాయి. లక్షల ఉద్యోగాలు వస్తాయని యువతకి లేని పోని ఆశలు పెట్టి నమ్మించి మోసం చేశారు. మా ప్రభుత్వంలో సదస్సు నిర్వహించాం. కానీ పారదర్శంగా ఎంవోయూలు కుదుర్చుకోవాలని వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ సీఐఐ సదస్సులో కొత్తగా ఏం తీసుకొచ్చారో క్లారిటీ ఇవ్వలేకపోయారని ధ్వజమెత్తారు.

# బాపట్లలో స్ఫూర్తిదాయకమైన రీతిలో కాపు వనసమారాధన ప్రశంసనీయం

## రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**బాపట్ల నవంబర్16(లక్ష్యంన్యూస్)**

బాపట్ల మండలం సూర్యలంక ఫారెస్ట్ జీడిమామిడి తోటలో అంగరంగ వైభోగంగా మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ సమక్షంలో జరిగిన కాపు వనసమారాధన లో పాల్గొని కాపు జాతిని ఉద్దేశించి తన స్ఫూర్తిదాయకమైన సందేశాని ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, దాతల సహకారమే కాకుండా శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ గారి చొరవతో అక్షరాల ఇరవై మూడు లక్షల రూపాయల రొక్కాన్ని (Rs 23,00000/-) ప్రతిభా పురస్కారాల పేరుతో కాపు విద్యార్థిని విద్యార్థులకు అందించటం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. విద్యార్దులకు పెద్ద ఎత్తున అందజేస్తున్న విద్యా పురస్కారాలతో పాటు పేద మరియు వితంతు మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్ లు మొదలగు పరికరాలను అందించటం కూడా ఒక మంచి సాంప్రదాయకమైన చరిత్ర అని తెలియ జేశారు. తమ కాపు సామాజిక వర్గాల వారు అన్ని రంగాలలో ను బలపడుతూ మిగిలిన వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పిలుపునిచ్చారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకోబడిన తాండ్ర సాంబశివరావు ను మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ తో పాటు కాపు సేవా సంఘం పెద్దలు ఘనంగా సన్మానించి మూమెంటో ను



అందించారు. శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ సూచనలు సలహాలతో అద్భుతంగా సేవలు అందిస్తున్న బాపట్ల కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు తో పాటు కాపు సేవా సంఘం పెద్దలు అందరికి మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ మరియు రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు కాపు కుటుంబీకులు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఐ ఎ ఎస్ అధికారి శ్రీ లక్ష్మీకాంతం ను మాజీ MLC అన్నం సతీష్ ప్రభాకర్ తో పాటు కాపు సేవా సంఘం పెద్దలు ఘనంగా సన్మానించి సత్కరించారు.మాజీ MLC అన్నం సతీష్ ప్రభాకర్ చేతుల మీదుగా కాపు విద్యార్థిని విద్యార్థులకు పురస్కారాలు అందించటమే కాకుండా, వివిధ రంగాలలో ప్రావీణ్యత పొంది రాణించిన కాపు జాతి ఉద్యోగులకు సన్మాన సత్కారాలు ఏర్పాటు చేసారు. కాపు జాతి కోసమే కాకుండా పేద, బడుగు బలహీన వర్గాల వారి కోసం శ్రీ అన్నం సతీష్ ప్రభాకర్ చేస్తున్న సేవలకు గాను



బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నం సతీష్ ప్రభాకర్ కు ఘన సన్మానం ఏర్పాటు చేసి మూమెంటో ను అందించారు.అనంతరం పెద్ద ఎత్తున జరిగిన అన్నదాన కార్యక్రమంలో వేల మంది కాపు సామాజిక వర్గానికి చెందిన కాపు కుటుంబీకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో బాపట్ల కాపు సేవా సంఘం గౌరవాధ్యక్షులు పర్వతరెడ్డి భాస్కరరావు, అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు, బాపట్ల రోటరీ క్లబ్ మరియు ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కాపు సేవా సంఘం పెద్దలు రాఘవరావు, వెంకటరావు, కోటికలపూడి సురేష్, భీమా వెంకట కోటేశ్వరరావు, శీలం శ్రీనివాసరావు, పాలెం సుబ్బారావు, అలపర్తి శ్రీనివాసరావు, ఇనపగోళ్ళ రంగారావు, ఇమ్మడిశెట్టి లక్ష్మణరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, గుండ్రెడ్డి సత్యనారాయణ, అడ్వకేట్ సత్యప్రసాద్, సుంకర శేషగిరి రావు, గోపాలం రఘుపతి రావు, బాబ్జీ, చలికొండ వెంకట కృష్ణారావు, రుక్మదరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నడిరోడ్డుపై కన్నతల్లిని వదిలేసిన కసాయి బిడ్డలు - మానవత్వం చూపిన DCMS ఛైర్మన్ వడ్రాణం హరిబాబు



**గుంటూరు నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

అర్ధరాత్రి నల్లపాడు రోడ్డుపై అనారోగ్యంతో బోసిపోయి ఒంటరిగా పడి ఉన్న వజ్రమ్మ అనే వృద్ధురాలిని గమనించిన గుంటూరు జిల్లా DCMS ఛైర్మన్ వడ్రాణం హరిబాబు , వెంటనే ఆగి ఆమెతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు. పెద్దమనిషి అనిపించేది గౌరవం కాదు, ఇలాంటి సమయంలో చూపించే దయ–మర్యాదే అని మరోసారి నిరూపించారు. ఆమె ఆరోగ్యం మరింత దిగజారిపోకుండా తక్షణమే అవసరమైన వైద్య సహాయం అందిస్తూ, సొంతవాళ్లు చూపాల్సిన శ్రద్ధతో పర్యవేక్షించారు. అనంతరం ఆమెను సురక్షితంగా అనాథాశ్రమంలో ఉంచి మానవత్వానికి కొత్త అర్థాన్ని చాటిచెప్పారు.నవ మాసాలు మోసి కని పెంచి ప్రయోజకులను చేసిన కన్నతల్లిని కడుపునిండా తిండి కూడా పెట్టలేని కసాయి బిడ్డలు రోడ్డుపై గజగజలాడే చలిలో వదిలిపెట్టడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు .ఇటువంటి మూరు?లకు కఠిన చర్యలు పడేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు.మానవ బంధాలకు ఆదర్శంగా నిలిచారు.సమాజం ఎదగాలంటే పదవులు కాదు, ఇలాంటి హృదయం కావాలి...హరిబాబు గారి సహానుభూతి, సేవా మనభావాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచాయి.

# శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రమాసహిత శ్రీ సత్యదేవ వ్రత మహోత్సవములు

**తెనాలి నవంబరు16(లక్ష్యంన్యూస్)**





స్థానిక శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము, వైకుంఠపురంలో ప్రతి సంవత్సరము నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరము కూడా కార్తీక మాసములో 4 ఆదివారములలో సామాహిక శ్రీ రమా సహిత శ్రీ సత్యదేవ వ్రతమహోత్సవములు వైభవోపేతముగా జరిగాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి అనుపమ తెలిపారు. ఈ వ్రతమహోత్సవములలో భాగముగా ఆదివారం 235 మంది దంపతులు శ్రీ స్వామి వారి వ్రత మహోత్సవములలో పాల్గొన్నారు. ఈ సంవత్సరము 650 మంది దంపతులు వ్రతమహోత్సములలో పాల్గొన్నారని,వ్రతములో పాల్గొన్న దంపతులకు,వారి తరపున వచ్చిన అతిధులకు అందరకు కుడా ఉచిత అన్నప్రసాదము ఏర్పాటు చేయుట జరిగినదని, ఈ కార్యక్రమములలో దేవస్థాన అర్చకులు, ఆఫీసు సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి. అనుపమ తెలిపారు.

# కార్తీక ఆదివారము కాకాని శివయ్య సన్నిధిలో భక్తులు



**పెదకాకాని, నవంబర్ 16. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని శివాలయం లో కార్తీకమాసము 4వ ఆదివారము పురస్కరించుకొని పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో వేకువజామున నుండే భక్తులు యజ్ఞాలబావి వద్ద కార్తీక పుణ్య స్నానములు ఆచరించి భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగములో ప్రదక్షణలు చేసి కార్తీకమాస దీపారాధనలు చేసుకున్నారు. శ్రీ మల్లేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకములు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమ్కైన అసౌకర్యములు కలుగకుండ ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. క్యూ లైనులు ద్వారా భక్తులకు స్వామి వారి



దర్శనము తర్వితగతిన అయ్యే విధముగా క్యూలైనులు నడిపారు. కార్తీకమాస 4వ ఆదివారము భక్తుల రాకతో ఆలయములో కార్తీకమాస సందండి నెలకొంది. ఆలయ శానిటేషన్ విషయమ్కై ఎప్పటికప్పుడు ప్రత్యేక శ్రద్ధ వహించారు. శ్రీ స్వామి వారి అన్నప్రసాదము భక్తులు స్వీకరించారు. క్యూలైనులలో భక్తులకు ఉచితముగా పాలు, మజ్జిగ, త్రాగునీరు దేవస్థానము వారు అందించినారు. అన్నప్రసాదమునకు భక్తులు విరివిగా విరాళములు సమర్పించినారు.ఆలయ ప్రాంగణములో భక్తులు పొంగళ్ళను శ్రీ స్వామి వారికి నివేదించుకొన్నారు. ప్రభలతో ఆలయ ప్రాంగణములో మేళతాళములతో ప్రదక్షణలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. పోలీసు, ఫైర్, వైద్య, పంచాయితీ తదితర శాఖలు సేవలు అందించారు. పోలీసుశాఖ వారు శాంతి భద్రతలను పర్యవేక్షించి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఆదివారము



వివిధ సేవా రుసుములు, అన్నదాన విరాళములు, ప్రసాదములు, స్వామి వారి వస్త్రములు విక్రయము ద్వారా రూ.8,50,000/-లు ఆదాయము వచ్చినదని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆదివారము శ్రీ స్వామి వారిని దర్శించుకున్న వారిలో జి.సవంత్రి, స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి, ఐ.స్వాతి చిలకలూరిపేట కోర్టు న్యాయమూర్తి వివిధశాఖల అధికారులు తదితరులు దర్శించుకున్నవారిలో ఉన్నారు. కార్తీకమాస చివరి సోమవారము పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని ఆలయ ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# స్వర్ణ పుష్పాలతో పూజలందుకున్న సరస్వతి దేవి



**తెనాలి నవంబరు16(లక్ష్యంన్యూస్)**

స్థానిక గాడి బావి సెంటర్లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ శ్రీ జగన్నాథ క్యాటరింగ్ అధినేత కంకిపాడు రమేష్ అన్నపూర్ణమ్మ దంపతులచే వారి స్వగృహమునందు పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పూజశ్రీ ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి)ఆధ్వర్యంలో కార్తీకమాస సందర్భంగా స్వర్ణ పుష్పాలతో సరస్వతి దేవికి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ దేవి పూజ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాలిగ్రామ మఠం ట్రస్టు జాయింట్ సెక్రెటరీ ముద్దాభక్తుని రమణయ్య, గోపు రామకృష్ణ, రాజేశ్వర రావు, జయలక్ష్మి మిత్రమండలి, శ్రీ విద్యాపీఠం కమిటీ సభ్యులు మహిళా భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## అంబేద్కర్ మనవడు డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్



**విజయపురిసౌత్ : నవంబర్ 16 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ మనవడు,రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ అన్నారు.ఆదివారం విజయపురిసౌత్ లో స్థానిక మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాల సంఘీయుల ఆత్మీయ సమావేశానికి డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక జింఖానా గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ని బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాలు తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.లౌకిక రాజ్యాన్ని బీజేపీ మతతత్వ రాజకీయంగా మారుస్తుందని విమర్శించారు. రాజ్యాధికారం కోసం బడుగు బలహీన వర్గాలందరూ ఏకమవ్వాలని సూచించారు.ముందుగా స్థానిక అంబేద్కర్ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్,ఆర్పీఐ ఏపీ అధ్యక్షుడు ఉప్పులేటి దేవిశ్రీ ప్రసాద్,ఆర్పీఐ ఏపీ-తెలంగాణ పరిశీలకుడు మేజర్



చంద్రకాంత్,జగదీష్,సుదర్శన్, దాసి మల్లికార్జున, ఎన్.కోటయ్య, మునెయ్య, కాంట్రాక్టర్ లక్షయ్య,రాగిడి రవీంద్ర,బండ్లమూడి స్టాలిన్,పురాణం శ్రీను,పిల్లి రాజబాబు,కట్టా రాజు సీహెచ్ శ్రీను,పత్తి రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి దేవస్థానములు కార్తీక వన భోజనాలు

**తెనాలినవంబరు16(లక్ష్యంన్యూస్)**



స్థానిక పినంపాడు లో వేంచేసి వున్న అంకమ్మ తల్లి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనం మహోత్సవం గత 27 సంవత్సరాలు నుండి నిర్వహిస్తున్నట్టు కొల్లిమర్ల పోతురాజు తెలిపారు. ప్రతి సంవత్సరం అంకమ్మ తల్లి దయవల్ల ఈ ప్రాంతంలో ఇలా వన సమారాధన మహోత్సవం కుల మతాలకు అతీతంగా అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుందని అంకమ్మ తల్లి భక్తులు దాతలు సహకరించటంతో అమ్మవారి కొలుపులు కూడా చాలా వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం నాయకులు మైలా కోటేశ్వరరావు, వైసిపి నాయకులు పెసర్లంక రమణ, కొల్లిమర్ల తిరుపతిరావు,మంగళగిరి బీసీ నాయకులు దావులూరి శ్రీనివాసరావు. పినపాడు లోని పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ ప్రముఖులకు ఘన నివాళులు.



గ్రంథాలయ ప్రముఖుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న గ్రంధాలయ అధికారి రమణమ్మ.

**కర్లపాలెం నవంబర్ 16 లక్ష్యం న్యూస్.**

మండలం లోని కర్లపాలెం గ్రంధాలయం లో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల లో భాగంగా గ్రంధాలయ ప్రముకుకు అయినటువంటి వెంకట రమణయ్య, ఎస్సార్ రంగనాథన్,పాతురి నాగ భూషణం చిత్రపటాలకు పూల మాలలు వేసి గణ నివాళులు అర్పించిన గ్రంథాలయ అధికారిని టివి రమణమ్మ, ఆదివారం గ్రంధాలయ ఆవరణలో విద్యార్థులకు కోకో, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు,నిర్వహించారు. గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చిట్టి రాజు,బుర్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే అభివృద్ధి సాధ్యం





- మాజీ ఐఏఎస్ లక్ష్మీకాంతం
- కాపు కులస్తుల అభివృద్దే తన లక్ష్యం
- మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్

**బాపట్ల నవంబర్16(లక్ష్యంన్యూస్)**

కాపు కులస్తులందరూ ఐక్యమత్యంతో ముందుకు నడుస్తూ కష్టపడి చదువుకుంటే అభివృద్ధి తానంతకు తానే ముందుకు నడుస్తుందని మాజీ ఐఏఎస్ లక్ష్మీకాంతం అన్నారు. బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో సూర్యలంక రోడ్డులోని జీడి మామిడి తోటలో నిర్వహించిన కాపు వర సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్తీక మాస విశిష్టతను తెలియజేశారు. బాపట్ల నియోజకవర్గంలో అన్నం సతీష్ ప్రభాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్రంలో అన్ని ప్రదేశాలలో కాపు కులస్తులు ప్రతి కార్తీక మాసంలో మన సమారాధన నిర్వహిస్తుంటే బాపట్లలో ప్రత్యేకంగా గత 15 సంవత్సరాలుగా అన్నం సతీష్ ప్రభాకర్ నాయకత్వంలో వందల మంది విద్యార్థులకు కార్తీక మాస వన సమారాధనలో లక్షల రూపాయల నిధులను స్కాలర్షిప్లుగా ఇవ్వడం సంతోష నియమన్నారు.అన్నం సతీష్ ప్రభాకర్ ను,బాపట్ల కాపు సేవా సంఘం నాయకులను అభినందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం లో కాపుల అభివృద్ధి లక్ష్యంగా తాను ముందుకు నడుస్తున్నానని, కాపులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థికంగా ఎదిగి కాపు కులానికి చేయూతగా నిలవాలన్నారు.బాపట్ల కాపు సేవా సంఘం ద్వారా వందల మంది విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేస్తున్నామంటే దీని వెనక ఎందరో కాపు కులస్తుల కృషి ఉందని,కాపు సేవా సంఘం కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు.ప్రతి ఒక్క విద్యార్థి చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించి కాపు కులానికి,కాపు కులస్తులకు చేదోడుగా నిలిచి పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. కాపు కులంలో మెడిసిన్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు 30వేలు,బివి ఎస్సీ చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు 13వేలు, పీజీ చదువుతున్న 27 మంది విద్యార్థులకు లక్ష,62 వేలు, బీటెక్ 80 శాతం పెచ్చు 172 మంది విద్యార్థులకు 8 లక్షల 60వేలు,పీజీ 80 శాతం తక్కువ 100 మంది విద్యార్థులకు నాలుగు లక్షలు, డిగ్రీ 41 మంది విద్యార్థులకు ఒక లక్ష 64 వేలు, బి ఫార్మసీ ముగ్గురు విద్యార్థులకు 12 వేలు, డిప్లమా ఎనిమిది మంది విద్యార్థులకు 32 వేలు, సప్లమెంటరీ 26 మంది విద్యార్థులకు 7800, ఇంటర్మీడియట్ 183 మంది విద్యార్థులకు 5 లక్షల 49 వేలు,మొత్తం 564 మంది విద్యార్థులకు 23లక్షల రూపాయలు స్కాలర్షిప్లు పంపిణీ చేశామన్నారు. అనంతరం మహిళలకు చిన్నారులకు ఆటలు పోటీలు నిర్వహించారు పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాపు సేవా సంఘం అధ్యక్షులు ఇక్కుర్తి శ్రీనివాసరావు,జాతీయ కాపునాడు అధ్యక్షుడు గోళ్ళ సుబ్రమణ్యం,మెండు చక్రపాణి, బిఎల్ నరసింహారావు, గొర్రిపాటి అర్జున్ రావు, బొందలపాటి వెంకట్రావు,తులసి సాయి దాసు,పర్వతారెడ్డి భాస్కరరావు,నరాలశెట్టి ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయఉద్యమ నేతలకు ఘన నివాళులు



**మాచర్ల ఇంచార్ : నవంబర్ 16 ఆదివారం (లక్ష్యం న్యూస్)**

58వజాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మాచర్లశాఖా గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమములో పాల్గొన్న నేతలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమ నాయకులు గాడిచర్ల హరి సర్వోత్తమ్మ రావు, అయ్యంకి వెంకట రమణయ్య, యస్. ఆర్. రంగనాధన్, పాతూరి నాగభూషణం గార్ల చిత్రపటాలకు ఇంచార్జి గ్రంథాలయాధికారి మాచర్ల మెర్సి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళులర్పించి, స్మరించుకున్నారు.గ్రంథాలయాధికారి మెర్సీ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమ నాయకులు, గ్రంథాలయాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి గ్రంథాలయాలు ఈ రోజు ఇంత ఉన్నతంగా ఉన్నాయంటే వారు చేసిన కృషి ఫలితమే నని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు,స్వరూప, కిషోర్ , గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 17-11-2025

## ఈ నెల 18న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి



**మాచర్ల ఇంచార్ : నవంబర్ 16 ఆదివారం (లక్ష్యం న్యూస్)**

నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఏపీ స్కిల్ డెవలప్మెంట్, ట్రైనింగ్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాల నందు ఈ నెల 18, ఉదయం 9 గంటలకు మల్టీనేషన్ కంపెనీలతో నిర్వహించే ఈ జాబ్ మేళా యువత ఉద్యోగావకాశాలకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, రెస్యూమ్, పాన్, ఆధార్ జిరాక్స్ లతో హాజరుకావల్సిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 78427 47682, 94921 58153 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్



**మాచర్ల, నవంబర్ 16 ( లక్ష్యం న్యూస్):**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ని బలోపేతం చేయాలని డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. డా.బీఆర్ అంబేద్కర్ మనవడు, అధ్యక్షుడు అయిన డా.భీమ్ రావ్ యశ్వంత్ అంబేద్కర్ ఆదివారం విజయపురిసౌత్‌లో స్థానిక మాల మహానాడు అధ్యక్షుడు బొబ్బిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మాల సంఘీయుల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలు తమ హక్కులను కాపాడుకోవాలంటే ని బలోపేతం చేయడం తప్పనిసరని ఉద్ఘాటించారు. దేశంలో లౌకిక రాజ్యాన్ని బీజేపీ మతతత్వ రాజకీయంగా మారుస్తోందని ఆయన విమర్శించారు. రాజ్యాధికారం కోసం బడుగు, బలహీన వర్గాలందరూ ఏకమవ్వాలని ఆయన సూచించారు.ముందుగా, స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్, I ఏపీ అధ్యక్షుడు ఉప్పులేటి దేవిశ్రీ ప్రసాద్, ఏపీ-తెలంగాణ పరిశీలకుడు మేజర్ చంద్రకాంత్, జగదీష్, సుదర్శన్, దాసి మల్లికార్జున, ఎన్.కోటయ్య, మునెయ్య, కాంట్రాక్టర్ లక్షయ్య, అక్కయ్య బుట్టి మాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగిడి రవీంద్ర, బండ్లమూడి స్టాలిన్, పురాణం శ్రీను, పిల్లి రాజబాబు, కట్టా రాజు, సీహెచ్ శ్రీను, పత్తి రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

## లోతువానిగుంటలో గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధం



**లక్ష్యం న్యూస్(నాయుడుపేట) నవంబర్ -16**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని లోతువానిగుంటలో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి సుబ్బమ్మ కు చెందిన పూరిల్లు పూర్తిగా దగ్ధం అయింది.సమాచారం తెలుసుకున్న నాయుడుపేట అగ్నిమాపక శాఖ వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి వేశారు.ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ఇంటి నిర్మాణం కోసం బీరువాలో దాచుకున్న రెండు లక్షల రూపాయల నగదు, బంగారు నగలు,ఇతర వస్తువులు,ఇంటి సామాగ్రి మంటలకు ఆహుతి అయ్యాయి. కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్న తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు సుబ్బమ్మ కోరారు.

### నేడు తాసిల్దార్ కార్యాలయంలో

## 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'




**మాచర్ల, నవంబరు 16 (లక్ష్యం న్యూస్ ):**

మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో నేడు సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మాచర్ల పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు వారి సమస్యలను 'పీజీఆర్ఎస్' కార్యక్రమంలో ఫిర్యాదు రూపంలో సమర్పించవచ్చని తాసిల్దార్ తెలిపారు. ఈ విధంగా అందిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, తద్వారా ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం లభిస్తుందని తాసిల్దార్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.౦

## జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో పొరుగువారి హక్కులు కార్యక్రమం పోస్టర్ల ఆవిష్కరణ




**మంగళగిరి నవంబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఈనెల 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన పొరుగువారి హక్కులు కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆదివారం నగరంలోని జెఐహెచ్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ మాట్లాడుతూ... ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, స్నేహపూర్వక సంబంధాలు పెంపొందాలంటే ప్రతి వ్యక్తి తమ ఇరుగుపొరుగు వారితో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. పొరుగు వారి హక్కుల విషయంలో ఇస్లాం ధర్మం గట్టిగా తాకీదు చేస్తుందని, ఎవరి వల్ల అయితే తమ పొరుగువారికి ఇబ్బంది కలుగుతుందో వారు విశ్వాసులు కాదన్నారు. దేశ ప్రజల మధ్య సామరస్య పూర్వక వాతావరణం కలుగజేయడమే ఈ ఉద్యమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెఐహెచ్ మంగళగిరి శాఖ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, ఉద్యమ కన్వీనర్ అహ్మద్ హుస్సేన్ షరీఫ్, నిజాముద్దీన్, ఎండీ యూసఫ్, కరిముల్లా అల్లా బక్షు, సుభానీ, అబ్దుల్ గనీ, జాకీర్, ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా విద్యుత్ మౌలిక వసతులు



**మాచర్ల (లక్ష్యం న్యూస్ )**

భారత స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నాగులవరం ,చింతలతండా పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించినట్లు ఏడిఏ రామయ్య తెలిపారు.. ఆర్డీఎస్ఎస్ క్రింద పీఎం జుగ్ పథకం ద్వారా ఈ గ్రామాలలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు.ఈ గ్రామసభలలో విద్యుత్ శాఖ ఏడిఏ రామయ్య మాట్లాడుతూ, మౌలిక సదుపాయాలు లేని ప్రజలకు విద్యుత్ సరఫరా చేసే లక్ష్యంతో దాదాపు రూ. 32 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో రెండు పంచాయతీలలో 107 విద్యుత్ స్తంభాలు, 2 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా, 144 మంది లబ్ధిదారులకు సర్వీస్ వైరు, బోర్డు, మీటర్లతో సహా విద్యుత్ కనెక్షన్లను ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది.చింతలతండా మరియు అణుపు గ్రామాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో, విద్యుత్ వినియోగ ప్రాముఖ్యత గురించి వివరించి, విద్యుత్ ప్రమాదాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించారు.

**ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

చింతలతండా, అణుపు, నాగులవరం గ్రామాలలో విద్యుత్ సర్వీసులు లేని ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు మీటరుకు దరఖాస్తు చేసుకున్నట్లయితే, వారికి ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ పథకం ద్వారా ప్రతి నెలా 200 యూనిట్ల వరకు విద్యుత్తును ఉచితంగా పొందవచ్చని అధికారులు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాచర్ల విద్యుత్ శాఖకు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. రామయ్య, మాచర్ల రూరల్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి. వెంకటేశ్వర్లు నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ బి. రామేశ్వర నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యాదవుల ఏకత్వానికి నిదర్శనం... కార్తీక వన సమారాధన ఉత్సవం



- సాంప్రదాయ సింధూరం చిందించిన యాదవుల వన సమారాధన
- ఆనందోత్సవాలతో యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవం హ్యాపీ రిసార్ట్ లో ఘనంగా జరిగింది.
- యాదవులందరూ ఐక్యంగా ఉండి విద్యతో ఆర్థిక రాజకీయంగా అభివృద్ధి చెందాలని నాయకులు పిలుపునిచ్చారు

**మంగళగిరి నవంబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మహోత్సవంలో భాగంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని అలరించాయి యాదవుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, వారి అభివృద్ధి కోసం రాజధాని ప్రాంతంలో ఐదు ఎకరాలలో యాదవ భవన నిర్మాణానికి ఐటి విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఇప్పటికే స్థల పరిశీలన చేశారని టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ అన్నారు.ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి రఘువీరారెడ్డి, బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ లు జ్యోతి ప్రద్వాలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదివారం మంగళగిరి నగర పరిధిలోని హ్యాపీ రిసార్ట్ లో ఆదివారం జరిగిన యాదవుల కార్తీక వన సమారాధన మహోత్సవానికి పల్లా శ్రీనివాస్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ యాదవులందరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు.బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ కుటుంబం కులం సమాజం అభివృద్ధి ప్రధానమని విద్యా ఉపాధి వ్యాపార వంటి రంగాలలో రాణిస్తూ యాదవులు రాజకీయ రంగాన్ని కూడా తమ ఎదుగుదలకు సాధనంగా చూడాలని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి రఘువీరా రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కష్టా నష్టాలు వచ్చినా ప్రతి కుటుంబం విద్యకు ప్రాధాన్యత నిచ్చి ఉన్నత చదువులు చదివించుకొని బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన తెలిపారు. చీరాల ఎమ్మెల్యే ఆలూరి కొండయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవులందరూ ఏకతాటి పైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

**యాదవ సమాజం ఐక్యతే శక్తి: కృష్ణ తత్వం మనకు మార్గదర్శకం**

యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ చంద్రవంశ క్షత్రియులైన యాదవులు శ్రీకృష్ణ భగవానుని వారసులమనే గర్వంతో జీవించాలని, గీతా బోధనలు నేటి సమాజానికి అత్యవసర మార్గదర్శకమని స్థానికంగా జరిగిన సమావేశంలో వక్త పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు అందించిన భగవద్గీత మానసిక-శారీరక ఒత్తిడిని తగ్గించే అమూల్య గ్రంథమని, నిత్యం పఠించటం ద్వారా వివేకం, విజ్ఞానం, ఆత్మవికాసం పెంపొందుతాయని తెలిపారు.ఈ సందర్భంగా యాదవుల జనాభా గణాంకాలను ప్రస్తావిస్తూ, దేశవ్యాప్తంగా యాదవులు 8.6 శాతం నుండి 20 శాతం మధ్య ఉన్నారని, బీహార్‌లో 14.26%, ఉత్తరప్రదేశ్‌లో 19.4%, ఆంధ్రప్రదేశ్‌లో 10% పైగా ఉన్నారని వివరించారు.మంగళగిరిలో నమోదైన 3.20 లక్షల ఓటర్లలో 35 నుంచి 40 వేల వరకు యాదవులు ఉన్నారని, ప్రతి గ్రామంలో యాదవులు సంఘటిత శక్తిగా ఉన్నారని వక్త పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీకైనా మద్దతు ఇస్తే విశ్వాసంతో, నిబద్ధతతో పనిచేసే సమాజం యాదవులేనని అన్నారు..సంఘ ఐక్యతతో ముందుకు సాగితే మరింత శక్తివంతమైన సామాజిక స్థానం సిద్ధిస్తుందని పేర్కొన్నారు......మంగళగిరి నియోజకవర్గంలోని యాదవ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ కార్యక్రమాన్ని భక్తి, ఆనందాలతో నిర్వహించారు.ఉదయం కార్యక్రమాలు గోపూజతో ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తి శ్రద్ధలతో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని మహోత్సాహంతో పూర్తి చేశారు.కుటుంబ సమేతంగా హాజరైన యాదవులు వన సమారాధన వాతావరణాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లలు-పెద్దల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆటలు సందడి చేశాయి. ప్రముఖ యాంకర్లు కార్యక్రమానికి వన్నె తెచ్చారు. పిల్లల పాటలు, నృత్యాలు, ఆటపాటలు వేదికను కేరింతలతో ప్రకాశింపజేశాయి.యాదవుల ఐక్యత, ఆధ్యాత్మికత, సంప్రదాయాల సమ్మేళనంగా ఈ వన సమారాధన నిలిచినట్లు నిర్వాహకులు తెలిపారు... వన సమారాధనకు వచ్చిన అతిథులకు జ్ఞాపికలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ యాదవుల వన సమారాధన మహోత్సవంలో కుటుంబ సభ్యులతో సహా అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ జి నరసింహారావు యాదవ్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, మాగంటి సుధాకర్ యాదవ్, దానబోయిన సుందర్రావు యాదవ్, తుళ్ళి మిల్లి రామకృష్ణ యాదవ్, తోటా పార్థసారథి, రుద్రూ శ్రీనివాసరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు, పల్లబోతుల శ్రీనివాసరావు, ఆరుద్ర భూలక్ష్మి, చావలి ఉల్లయ్య, తోటా సాంబయ్య, కుర్ర శ్రీనివాసరావు, తోటా శివరామకృష్ణ, ఎర్రాకుల తులసీరామ్ యాదవ్, తాడిపోయిన భాస్కరరావు, చింకా కోటేశ్వరరావు, దానబోయిన శంకర్రావు, తోట శివశంకరరావు, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సుబ్బారావు, తాడిబోయిన సురేష్, పసుపులేటి రవి, ఆల శివాజీ, నియోజకవర్గంలోని యాదవ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ ఎన్ కళాశాలలో మాణిక్యా రావు 17వ సంస్మరణ సభ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)::**

స్థానిక శ్రీ సుబ్బరాయ & నారాయణ కళాశాలలో యాజమాన్యం, ఏసిటిఏ ఏపీ సంయుక్త ఆధ్వర్యంలో ఎం జె మాణిక్యా రావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 17వ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని మాణిక్యా రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్య అతిథి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని ఆయన ఉద్యమాలు, ఎయిడెడ్ సిబ్బందికి జీతాలు, పెన్షన్, పీఎఫ్, యూజీసీ సౌకర్యాల కృషిని కొనియాడారు. కమిటీ అధ్యక్షుడు కపలవాయి విజయ కుమార్ మాట్లాడుతూ ఆయన జీవితం ఆదర్శమని, యూజీసీ గ్రాంట్లు తెప్పించిన కృషిని ప్రశంసించారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ 1959-1983లో కావలి జవహర్ భారతి కళాశాలలో గణిత అధ్యాపకుడిగా పనిచేసిన విషయం, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించిన కృషిని గుర్తుచేశారు. మోహన రావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన అధ్యాపక హక్కులు, విద్యా సంస్కరణలకు అంకితమైన ధైర్యవంతుడని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాస సాయి సంక్షేమం, వేతనాలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కోసం శాంతియుత పోరాటం చేసిన నాయకత్వాన్ని కొనియాడారు. సభలో శ్రీనివాస రెడ్డి, సదాశివరెడ్డి, రమేష్,ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం కార్తీకమాసం సందర్భంగా



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 16 ఆదివారం ( లక్ష్యం న్యూస్)**

కార్తీక మాస పర్వదినాన్ని పురస్కరించుకుని మాచర్ల పట్టణంలోని పాతూరు, సోమిరెడ్డి బజారులో వేంచేసియున్న శ్రీ కటారుమిట్ట గణపతి దేవాలయం- శ్రీ పార్వతి సమేత భస్మేశ్వరస్వామి దేవాలయం ఆధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతమహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ 3వ వార్షిక కార్తీకమాస అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుంచే దేవాలయాల ప్రాంగణం భక్తుల శివనామ స్మరణతో మార్మోగింది. దేవాలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు ఈ సామూహిక వ్రతానికి అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం లో దంపతులు పీటలు మీద కూర్చుని ఈ వ్రతంలో పాల్గొన్నారు. తమ కుటుంబాల శ్రేయస్సు, సుఖ సంతోషాల కోసం భక్తులు భక్తి శ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ?వ్రతం పూర్తయిన తర్వాత, 3వ వార్షిక కార్తీకమాస అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేలాది మంది భక్తులకు రుచికరమైన మహా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..కార్తీకమాసంలో శివకేశవుల అనుగ్రహం



కోసం ఈ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తామని తెలిపారు. ఇటువంటి సామూహిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా సమాజంలో భక్తి భావన, దాతృత్వం పెరుగుతాయని పేర్కొన్నారు. ?కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# సర్వైకల్ క్యాన్సర్ మెడికల్ క్యాంపు




**పీలేరు, నవంబర్ 16(లక్ష్యంన్యూస్)**
శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ పేరిట పీలేరులో సర్వైకల్ క్యాన్సర్ అవగాహన మరియు రక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం 16 నవంబర్ 2025 నాడు, కాకతీయ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సంజీవని గ్రామీణ స్త్రీ ఆరోగ్య పరిరక్షణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. తిరుపతిలోని ప్రముఖ మెడిగో హాస్పిటల్ చెందిన గైనకాలజిస్టుల మరియు తదితర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళా గైనకాలజిస్ట్ ల పర్యవేక్షణలో, పాల్గొన్న మహిళలలందరికీ గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. మహిళల్లో సంభవించే వివిధ క్యాన్సర్లపై, అలాగే సర్వైకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన ప్రత్యేక శ్రధలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 50 మంది మహిళలకు ఉచిత పాప్ స్మియర్ టెస్టులు చేశారు.
అలాగే పాల్గొన్న వాళ్లందరికీ ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ప్రోగ్రాం కోఆర్డినేటర్ శశికుమార్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి (జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు), డా. జిలాని, షబ్బీర్, బాషా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 126 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరు మహిళలకి ఉపయోగపడేలా ఇంత మంచి ఉచిత వైద్యశిబిరాలు, అందులోనూ ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు ఉచిత గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయడాన్ని అందరూ మెచ్చుకున్నారు. ఇలాంటి వినూత్నమైన ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఈ కార్యక్రమాన్ని ఆర్థిక సహకారం అందిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్

# 1100 సేవలను వినియోగించుకోండి..

- ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, నవంబర్ 16 (లక్ష్యంన్యూస్)**
– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.
– అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in(మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 17వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ :**
– ఈనెల 17వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్



లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# శ్రీబాగ్ ఒడంబడికను చంద్రబాబు అమలు చేయాలి



**తాడేపల్లి:(లక్ష్యంన్యూస్)**
రాయలసీమ అభివృద్ధిపై చంద్రబాబుకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే పెద్ద మనుషుల రాసుకున్న శ్రీబాగ్ ఒడంబడికను ఇప్పటికైనా అమలు చేసి వెనుబాటుతనానికి గురైన రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేయాలని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రుల ఐక్యత కోసం రాయలసీమ వాసులు చారిత్రక, వారసత్వ సంపద, సంస్కృతిని కోల్పోయరని.. దేశం కోసం రాయలసీమలో 40 శాతం భూభాగాన్ని త్యాగం చేశామని చెప్పారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమ ప్రాంతానికి హక్కుగా దక్కాల్సిన హైకోర్టు, ఎయిమ్స్ ను అమరావతికి తరలించిన చంద్రబాబు రాయలసీమకి చెడ్డ బిడ్డగా మిగిలిపోయారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎప్పుడు సీఎం అయినా రాయలసీమ ప్రాంతానికి నష్టమే తప్ప ఒరిగిందేమీ లేదని స్పష్టం చేశారు. దివంగత మహానేత వైయస్ఆర్, మాజీ సీఎం వైయస్ జగన్‌లు మాత్రమే రాయలసీమ స్థితిగతులను పూర్తిగా అర్థం చేసుకుని సాగునీటి ప్రాజెక్టులపై దృష్టిసారించారని సాకె వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టును 5 టీఎంసీలకే పరిమితం చేసి చంద్రబాబు తాగునీటి ప్రాజెక్టుగా చేస్తే, ఆ తర్వాత ముఖ్యమంత్రులుగా చేసిన వైయస్ఆర్, వైయస్ జగన్‌లు 50 టీఎంసీలకు పెంచి రాయలసీమ ప్రాంతానికి సాగునీటి అవసరాలను చాలా వరకు తీర్చారని వివరించారు. ఇకపై రాయలసీమ ప్రాంతానికి నష్టం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని కూటమి ప్రభుత్వాన్ని మాజీ మంత్రి సాకె శైలజానాథ్ హెచ్చరించారు.

**ఆయన ఇంకా ఏమన్నారంటే...**
– రాయలసీమ గురించి ఆలోచించింది వైయస్సార్, జగన్‌లే: భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రాయలసీమ ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ వస్తున్నారు. శ్రీబాగ్ ఒడంబడిక పేరుతో రాసుకున్న పెద్ద మనుషుల ఒప్పంద పత్రం ఇప్పటికీ అమలుకు నోచుకోక రాయలసీమ ప్రాంతం నష్టపోతూనే ఉంది. ఆనాడు కర్నూలు రాజధానిని సైతం రాయలసీమ ప్రాంతం త్యాగం చేసింది. మూడు రాజధానుల విషయంపై నాటి సీఎం వైయస్ జగన్ అసెంబ్లీలో మాట్లాడుతూ శ్రీబాగ్ ఒడంబడిక గురించి చాలా స్పష్టంగా వివరించారు. శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణన్ కమిటీ చెప్పిన విషయాలను అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు చక్కగా వివరించారు. దివంగత వైయస్ఆర్ తర్వాత రాయలసీమ ప్రాంతం గురించి గట్టిగా నిలబడే వ్యక్తిగా వైయస్ జగన్ ఎప్పటికీ ముందుంటారు. వారిద్దరే రాయలసీమలో సమగ్రంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టిసారించి అభివృద్ధికి బాటలు వేశారు.

**–రాయలసీమలో పుట్టినా రాయలసీమకు చంద్రబాబు అన్యాయం:**
రాయలసీమ ప్రాంతంలో పుట్టి, నాలుగు సార్లు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు ఏనాడూ శ్రీబాగ్ ఒడంబడిక గురించి ఆలోచించలేదు. రాజధాని, విశ్వవిద్యాలయం, హైకోర్టు ఒకే చోట ఉండకుండా అన్ని ప్రాంతాల్లో ఉండేలా చూసి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించాలని శ్రీభాగ్ ఒడంబడికలోని ముఖ్యమైన అంశం. రాజధాని, హైకోర్టులో ఒకదానిని కోరుకునే హక్కు రాయలసీమ ప్రాంతానికి ఇవ్వాలనేది ఆనాటి ఒప్పందం. ఇవన్నీ తెలిసిన వ్యక్తిగా, రాయలసీమ బిడ్డగా అన్ని ప్రాంతాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నాటి సీఎం వైయస్ జగన్ మూడు రాజధానులకు శ్రీకారం చుట్టి కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేసి న్యాయ రాజధానిగా, అమరావతిని శాసన రాజధానిగా, ఉత్తరాంధ్రలో విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక చంద్రబాబు హైకోర్టును కూడా అమరాతికి తరలించేసి తీవ్ర అన్యాయం చేశాడు. హంద్రీనీవా ప్రాజెక్టు దివంగత ఎన్టీఆర్ రూపకల్పన చేస్తే ఆ తర్వాత ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు రెండుసార్లు శంకుస్థాపన చేసి కేవలం 5 టీఎంసీలకు పరిమితం చేసి కేవలం తాగునీటి ప్రాజెక్టుగా మార్చేశాడు. 2004లో వైయస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక హంద్రీనీవా ప్రాజెక్టు సాగునీటి అవసరాలకు ఉపయోగపడే విధంగా దాని సామర్థ్యాన్ని 50 టీఎంసీలకు పెంచారు. వైయస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గాలేరు–నగరిని హంద్రీనీవాలో కలపడం ద్వారా అనంతపురం నుంచి ప్రవహించే నీటి ఒత్తిడిని తగ్గించి ఉమ్మడి అనంతపురం జిల్లాకు నీరు అందించడంతోపాటు మిగత రాయలసీమ ప్రాంతాలకు గాలేరు–నగరి ద్వారా నీటిని తరలించే ప్రయత్నం చేశారు. అందుకుగాను వైయస్ఆర్‌సీపీ హయాంలో మొదలుపెట్టిన పనులను చంద్రబాబు సీఎం అయ్యాక పక్కనపెట్టేశాడు. చంద్రబాబు సీఎం అయితే రాయలసీమకు నష్టం అనే భావన రాయలసీమ ప్రజల్లో నెలకొంది.
ఇప్పటికైనా శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం ఈ ప్రాంతానికి సాగు నీటిని అందించాలి.

**సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి:**
చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించి రాయలసీమ వాసులకు తీవ్ర ద్రోహం చేస్తున్నాడు. ఆల్మట్టి – బుక్కపట్నం లింక్ కెనాల్ గురించి చంద్రబాబు ఎందుకు ఆలోచించడం లేదో చెప్పాలి. రాయలసీమ ప్రాంతంలో సాగుకి యోగ్యమైన భూమి 98.95 లక్షల ఎకరాలుంటే అన్ని ప్రాజెక్టులు పూర్తయినా 30 శాతం భూమికి కూడా నీరందని పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాకు 430 టీఎంసీల నీరు అవసరం ఉంటే వర్షపు నీటితో కలిపి 70 టీఎంసీలు కూడా అందడం లేదు. ఇప్పటికీ నికరజలాల కేటాయింపుపై స్పష్టత లేదు. రాయలసీమ నుంచి హైకోర్టు, విశ్వవిద్యాలయం, రాజధాని, ఎయిమ్స్ వంటి ప్రాజెక్టులను అమరావతికి తీసుకెళ్లిపోయారు. దానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు. ఆంధ్రుల ఐక్యత, వైభవం కోసం ఆలోచించిన రాయలసీమ ప్రాంతం సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని కోల్పోయింది. అందుకే శ్రీబాగ్ ఒడంబడికను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 87 ఏళ్లయినా పెద్ద మనుషుల ఒప్పందం అమల్లో ఉంది. ఒప్పందంలో ఉన్న అంశాలను అమలు చేయాలి. శాసనసభలో ప్రాతినిథ్యం గురించి కూడా చంద్రబాబు సమాధానం చెప్పాలి. సొంత ఇష్టాఇష్టాలను పక్కనపెట్టి రాయలసీమకు న్యాయం చేయాలి. రాయలసీమకు ముద్దు బిడ్డగా చెప్పుకోవడం కాకుండా చెడ్డ బిడ్డగా మారకుండా చూసుకోవాలి.

**ఆంధ్రుల ఐక్యత కోసం ఇన్నాళ్లూ సర్దుకుపోయాం:**
నీటి పారుదల రంగం గురించి కూడా కీలకమైన ప్రకటనలు చేశారు. కోస్తాంధ్ర ప్రాంత స్థాయిలో రాయలసీమ నెల్లూరు జిల్లాలు వ్యవసాయకంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేలా నీటిలో ప్రయారిటీ ఇవ్వాలని చెప్పారు. కృష్ణా, తుంగభద్ర, పెన్నా నది నీళ్లలో ఈ ప్రాంత తాగునీటి అవసరాలు తీరిన తర్వాతనే సాగునీటి అవసరాల గురించి ఆలోచించాలని వివరించారు. ఒక వేళ భవిష్యత్తులో ఏదైనా వివాదం తలెత్తితో రాయలసీమ తాగునీటి అవసరాలను తీర్చేవిధంగా ఉండాలని స్పష్టంగా రాసుకున్నారు. అనంతపురంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని సూచించారు. రాయలసీమ సంస్కృతి కలిగిన భూభాగంలో 40 శాతం ఈ ప్రాంతం కోల్పోయింది. మద్రాసు, చెన్నపట్నం, హోసూరు, కోలారు, తుముకూరు, కృష్ణగిరి, బళ్లారి, బెంగళూరు ప్రాంతాలను రాయలసీమ ప్రాంతం కోల్పోయింది. అందుకే శ్రీబాగ్ ఒడంబడిక గురించి మాట్లాడకుండా ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు గురించి మాట్లాడటంలో అర్థమే ఉండదు. ఆంధ్రుల ఐక్యత అని అన్నీ సర్దుకుంటూ పోయాం. చారిత్రక, సాంస్కృతిక నేపథ్యం ఉన్న ప్రాంతం మా రాయలసీమ. రాయలసీమ ప్రాంతానికి ఎగువన మద్రాసు రాష్ట్రంలో సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాయలసీమ తాగునీటి అవసరాలను తీరుస్తామని ప్రకటించారు. కానీ మద్రాసు వారికి వాటా ఇవ్వాల్సి వస్తుందన్న కారణం చూపించి రాయలసీమ దిగువన సాగర్ డ్యామ్ నిర్మించారు. దీంతో హక్కుగా నీటి పొందాల్సిన రాయలసీమ వాసులు వరద జలాల మీద ఆధారపడాల్సిన దుస్థితి కల్పించారు.

## ఏపీ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ స్విమ్మింగ్ పోటీలలో బాపట్ల విద్యార్థి జోగి శ్రీయన్ ఆనంద్ గోల్డ్ మెడల్.




**బాపట్ల రూరల్ నవంబర్ 16( లక్ష్యం న్యూస్)**
ఆదివారం విజయవాడలో జరిగిన సిమ్మింగ్ పోటీలలో బాపట్ల జిల్లా బాపట్ల పట్టణం దగ్గుమల్లి వారి పాలెంకు చెందిన జోగి శ్రీయన్ ఆనంద్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి ఒక గోల్డ్ అలాగే రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించి అద్భుతమైన విజయాన్ని నమోదు చేశాడు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ సెక్రటరీ మురళి మరియు సభ్యులు శ్రీయన్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. అతి చిన్న వయసులోనే స్విమ్మింగ్ లో తనదైన శైలిలో ప్రతిభ కనబరుస్తూ అందరి మన్ననలతో ముందుకు సాగుతున్న జోగి శ్రియన్ ఆనంద్ భవిష్యత్తులో మరింత ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు రాష్ట్రానికి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు జోగి శ్రీయన్ ఆనంద్ కు అభినందనలు తెలియజేశారు.

# పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ ప్రపంచ విపణిలో చరిత్ర సృష్టించిన సీఐఐ సమ్మిట్

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 16 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
పెట్టుబడులకు స్వర్గథామంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు. విశాఖ వేదికగా జరిగిన సీఐఐ సమ్మిట్ –2025 విజయవంతంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.., ఒక్క సదస్సుతో లక్షల కోట్ల పెట్టుబడుల ప్రవాహం ఏపీకి వరదలా ప్రవహించిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ పెద్దఎత్తున శ్రమించారని వివరించారు. అంతేకాక మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు వచ్చేలా కంపెనీలను ఒప్పించడం ప్రశంసనీయమన్నారు. ఈ భాగస్వామ్య సదస్సుతో రాష్ట్రంలో దాదాపు 13 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఒక చరిత్ర అని కొనియాడారు. మిగతా రాష్ట్రలతో పోల్చుకుంటే.., ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ అనే నినాదంతో బిజినెస్ విధి,విధానాలను అనుసరించడంతో పరిశ్రమలు రాష్ట్రానికి క్యూ కట్టాయన్నారు. అన్ని కీలక శాఖలతో ఒప్పందాలు ఒకేసారి కుదరడమే పెట్టుబడిదారుల నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం గెలుచుకుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులు మూడు ప్రాంతాలలోని ప్రతి జిల్లాకు ప్రాధాన్యత కల్పించడం గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగ – ఉపాధి అవకాశాలు ఊపందుకోవడానికి అహర్నిశలు పాటుపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి లోకేష్ లకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

## పలువురు అరెస్టు... నగదు స్వాధీనం.

**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 16 ఆదివారం ( లక్ష్యం న్యూస్ )**
మాచర్ల పట్టణం మరియు మండలంలోని జమ్మలమడుక గ్రామంలో పేకాట స్థావరాలు పై పట్టణ, రూరల్ పోలీసులు ఆదివారం దాడులు జరిపారు. పట్నంలోని 26 వార్డు నూరు మసీదు ప్రాంతంలో పట్టణ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సైలు పేకాట స్థావరం పై దాడి చేసి, పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద 14 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని జమ్మలమడుక గ్రామంలో రూరల్ ఎస్సై సంధ్యారాణి సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 9 మంది అదుపులోకి తీసుకుని 2700 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాపు కుటుంబాల ఆత్మీయ కలయిక...






**మంగళగిరి నవంబర్ 16 (లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి నిర్మల కాన్వెంట్ సమీపంలో బైపాస్ సర్వీస్ రోడ్డు వెంబడి ఆదివారం స్థానిక కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. పట్టణ పరిసర ప్రాంతాల్లోని రిటైర్డ్ కాపు ఉద్యోగులు, అధికారుల కు సంబంధించిన కుటుంబాలు హాజరై ఆనంద ఉత్సవాలతో గడిపారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి కాపు ప్రముఖులు, నాయకులు హాజరై కాపుల ఐక్యత పై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ పాటలు, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు, నెంబర్ వన్ న్యూస్ ఛానల్ సీఈవో మంచాల సాయి సుధాకర్ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సుంకర రఘుపతిరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ సుంకర చరణ్, వివిధ రంగాల కాపు ప్రముఖులు, నాయకులు తిరుమల శెట్టి కొండలరావు, పల్నాటి నాగేశ్వరరావు, రంగిశెట్టి బాబి, అన్నెం కుసుమ, బడే కోమలి, అసోసియేషన్ నాయకులు తోట సాంబశివరావు, ఎమ్మెస్ కే శ్రీధర్, గుడిపాటి చిన్న తిరుపతి నాయుడు, గోవర్ధన్, సుబ్బారావు, నాంచారయ్య, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి



**గుంటూరు నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

ఆరో డివిజన్ కార్పొరేటర్ పోతురాజు సమత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గొలుసు నాంచారమ్మ మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ నగర డిప్యూటీ మేయర్ షేక్ సజీల ప్రారంభించారు. స్థానిక ప్రజలు ఈ వైద్య శిబిరంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత కంటి వైద్య సేవలు పొందారు. ఈ మేరకు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.గుంటూరు పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి...జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో విరివిగా ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం హర్షనీయమన్నారు. ఈ శిబిరాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిస్కార వేదిక (PGRS)

- అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలి
- ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు పి జి ఆర్ ఎస్ అర్జీల పై జిల్లా అధికారులతో సమావేశం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోదకుమార్,ఐ. ఏ.ఎస్.,

**బాపట్ల,నవంబర్16(లక్ష్యంన్యూస్)**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీల పై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్ లో మరియు మండల తహశీల్దార్లు కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని, Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని, పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## అరవింద బాబు క్షమాపణ చెప్పాలి..

- అభం శుభం ఎరుగని ఖాదర్ కుటుంబ సభ్యులను హత్య కేసులో ఇరికించడానికి ప్రయత్నించినందుకు తక్షణమే అరవింద బాబు క్షమాపణ చెప్పాలి
- భవిష్యత్తులో ఖాదర్ కుటుంబానికి ఏదైనా ఆపద వాటిల్లితే అరవింద బాబు పూర్తి బాధ్యత వహించాలి
- పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపి రెడ్డి





**నరసరావుపేట నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)::**

స్వర్గపురి 2 హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న ఖాదర్ భార్య సారమ్మ తీవ్ర మానసిక క్షోభతో మెదడులో నరాలు చిట్లి పోయి పక్షవాతానికి గురై ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, సారమ్మను పరామర్శించిన పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ గత నెల 17వ తేదీన స్వర్గపురి 2 లో జరిగిన గాడిపర్తి ఎఫ్రాన్ హత్య కేసులో ఎస్సీ కుటుంబానికి చెందిన ఖాదర్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులను ఈ హత్య కేసులో ప్రమేయం ఉందని, వీరిని హత్య కేసులో ఇరికించాలని పోలీసులపై స్థానిక శాసనసభ్యులు అరవింద్ బాబు తీవ్రమైన ఒత్తిడి తీసుకువచ్చి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేశారు. హత్య కేసులో చనిపోయిన ఎఫ్రాన్ సహాయకుడు నాగరాజు అనే వ్యక్తిని నేరస్తుడుగా పేర్కొంటూ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించే వరకు తిని ,తినక తీవ్ర మానసిక ఒత్తిడి అనుభవించిన ఖాదర్ భార్య సారమ్మ పక్షవాతమునకు గురై ,ప్రస్తుతం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని, ఇకనైనా అరవింద బాబు ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేయడం మానుకొని, అమాయకులైన అభం శుభం ఎరుగని వ్యక్తులను ఇబ్బంది పెట్టటం మానుకోవాలని, భవిష్యత్తులో ఖాదర్ కుటుంబానికి ఏదైనా ఆపద వాటిల్లితే దానికి అరవింద్ బాబు పూర్తి బాధ్యత వహించాలని, తక్షణమే అరవింద బాబు తప్పుడు ఆరోపణలు చేసినందుకు ఖాదర్ కుటుంబ సభ్యులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## సూపర్ స్టార్ కృష్ణ తృతీయ వర్ధంతి
## ఘనం గా నిర్వహించిన ఫారూఖ్ బాబు





**నరసరావుపేట నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డు గల అమ్మా నాన్నల ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమం లో టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండి.ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో దివంగత నటుడు సూపర్ స్టార్ హీరో కృష్ణ మూడవ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ముందుగా సూపర్ స్టార్ కృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.చిత్ర పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలు,ఆయన చేసిన సాహసాలు వక్తలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ మన పట్టణం లో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు అవకాశం ఉన్న ప్రతి ఒక్క అభిమాని సహకరించాలని ఇది ఒక్కరితో సాధ్యపడే పని కాదని అందుకే ఆ దిశగా ప్రయత్నం చేద్దామని పిలుపు నిచ్చారు. తరువాత ఆశ్రమంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎం.సి.పి.ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా మరియు కృష్ణ సీనియర్ అభిమానులు పి.వెంకటరావు,బి.కొండలరావు, పద్మాలయవేణు,దావులూరిశ్రీను, కందుకూరిదిలీప్,యన్.గోపికృష్ణ, యం.చంద్ర, బి.మస్తాన్ రావు, యన్.జయకృష్ణ, కుక్కల పౌలు, ఎం డి.ముల్లారఫీ, ఫోటోగ్రాఫర్ చిన్నికృష్ణ ఎం డి. షంషీర్ ఆలీ, ఎం డి. అమీర్, మన్నేపల్లి శ్రీను,నాగూర్ మరియ ఆశ్రమ నిర్వాహకులు ధనుంజయ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రంథ పఠనం ఎంతో ముఖ్యం - త్రీటౌన్ సిఐ. ఎస్.సాంబశివరావు

**తెనాలి నవంబర్16(లక్ష్యంన్యూస్)**

యువత చెడు మార్గాల వైపు మళ్ల కుండా ఉన్నత వ్యక్తులుగా సమాజంలో మంచి గుర్తింపు,గౌరవాన్ని పొందడంలో గ్రంథాలయాల పాత్ర ముఖ్యమైనదని తెనాలి 3వపట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం కొత్తపేట మహిళా బాలల గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ముందుగా గ్రంథాల ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణ, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, ఎస్ఎన్ రంగనాథన్, పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సిఐ సాంబశివరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అక్షరజ్ఞానం కలిగి ఉండి విజ్ఞానవంతులుగా తయారవ్వాలని ఉద్యమాలు చేసి మనందరికీ ఈ రోజున గ్రంథాలయాలు అందుబాటులోకి తీసుకువచ్చిన మహనీయుల జీవిత చరిత్రలు ప్రతి ఒక్కరు తప్పకచదవాలన్నారు.తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పేరు



పొందిన వేటపాలెం గ్రంథాలయంలో చిన్నప్పుడు కథలు పుస్తకాలు, మహనీయుల జీవిత చరిత్రలతో పాటుగా పోటీ పరీక్షల కొరకు నాలెడ్జి బుక్స్ చదవడం వల్లే ఈరోజు సొసైటీలో ఉన్నతమైన పోలీసు ఉద్యోగంలో ఉన్నందుకు గర్వపడుతున్నాను అన్నారు. విద్యార్థులు కూడా గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా విలువైన సమయాన్ని సెల్ఫోన్ చూస్తూ గడపకుండా మంచి మంచి పుస్తకాలు చదివి భారతదేశం గర్వించే పౌరులుగా తయారవ్వాలి అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులకు 35 మందికి సభ్యత్వ రసీదులు సాయి మంగ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు కంకిపాటి రమేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో అందించారు. మంచి చెడుల మధ్య వ్యత్యాసాన్ని మిత్రుడు వంటి పుస్తకాలు నేర్పుతాయని గ్రంథాల డెవలప్మెంట్ సెక్రటరీ స్వరలయ వ్యవస్థాపకులు సాయి లక్కరాజు తెలియజేశారు. ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి మాట్లాడుతూ ప్రతిరోజు న్యూస్ పేపర్ తో పాటు కథల పుస్తకాలు తప్పక చదవాలని విద్యార్థులకు సూచించారు.గ్రంథాలయ అధికారిణి కడియాల సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీవీఎన్ మల్లేశ్వరరావు, సిహెచ్ శ్రీదేవి, వి. నాగేంద్ర,హరి కిషన్ ఉపాధ్యాయులు పుల్లారావు బాయ్స్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా72వ అఖిల భారత సహకార వారోత్సవాలు: గుంటూరు DCMS కార్యాలయం లో జెండా ఆవిష్కరించిన చైర్మన్ వడ్రాణం



**గుంటూరు నవంబర్ 16 (లక్ష్యం న్యూస్ )**

సహకారం నుండి సమృద్ధి - ఆత్మనిర్భర్ భారత్ సాధకాలుగా సహకార సంఘాలు అనే థీమ్‌తో దేశవ్యాప్తంగా 72వ అఖిల భారత సహకార వారోత్సవం-2025 ఘనంగా జరుగుతోందని డిసిఎంఎస్ చైర్మన్ వడ్రానం హరిబాబు ప్రకటించారు.ఈ ఉత్సవాల్లో భాగంగా, శనివారం గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (DCMS) కార్యాలయంలో సంస్థ చైర్మన్ శ్రీ వడ్రాణం జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగాఆయనమాట్లాదారు. రైతుల సంక్షేమం, పారదర్శక సేవలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి సహకార వ్యవస్థ కీలక భూమిక పోషిస్తోందని అన్నారు, ఈ సహకార ఉద్యమంలోని 7 రంగులు ఐక్యత, నమ్మకం, సేవాభావం, నవీనత వంటి విలువలను ప్రతిబింబిస్తూ, సహకారం ద్వారా సమృద్ధి సాధించే భారత లక్ష్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి అని అన్నారు.రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందనిగౌముఖ్యమంత్రి వర్యులు ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ జోనల్ ఆఫీసర్ వేదాంత్ రెడ్డి , DCO వీరాచారి గసేనా రెడ్డి , DCMS బిజినెస్ మేనేజర్ హారాగోపాల్ గ,DCMS సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీనివాస వైభవం...

**గుంటూరు నవంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

వాసవి క్లబ్ గుంటూరు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సాగుతున్న శ్రీనివాస వైభవం ఆదివారం సాయంత్రం ముగిసింది .జిల్లా గవర్నర్ పులికొండ శ్రీనివాసరావు ప్రమీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి రెండవ రోజు అయిన ఆదివారం ,పెద్ద సంఖ్యలో దంపతులు హాజరయ్యారు. క్లబ్ నాలుగోవ వార్షికోత్సవ సందర్భంగా సాగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా ,ఉత్కంఠ భరితంగా సాగింది. ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ అలరించింది .అలాగే హౌసీ గేమ్, లక్కీ డీప్ తదితర కార్యక్రమాలు ఆహుతులను రంజింప చేశాయి .ఈ సందర్భంగా గవర్నర్ పులికొండ శ్రీనివాసరావు, క్లబ్బు ముఖ్యులు ఏపీఎస్ లక్ష్మీనారాయణ ,రాయవరపు అశోక్ ,పాదర్తి దుర్గారావు తదితరులు మాట్లాడారు. నాలుగో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన శ్రీనివాస వైభవం కార్యక్రమం అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు




.గత ఏడాది చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు .సమాజసేవే లక్ష్యంగా క్లబ్బు ముందుకు సాగిందని కొనియాడారు. రాబోయే నూతన గవర్నర్ నంబూరి నాగభూషణం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. వచ్చే డిసెంబర్లో హైదరాబాదులో పెద్ద సేవా కార్యక్రమం నిర్వహిస్తామని పులికొండ శ్రీనివాసరావు తదితరులు ప్రకటించారు.




పులికొండ శ్రీనివాసరావు, ప్రమీళాలు ఆతిథ్య దంపతులను శాలువాలతో సత్కరించారు. వారి యొక్క సేవలను కొనియాడారు. భవిష్యత్తులో అందరం కలిసి వాసవి క్లబ్ సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిద్దామని శ్రీనివాసరావు, ప్రమీల ,పాదర్తి దుర్గారావు, రాయవరపు అశోక్ కుమార్, సత్యనారాయణ, రాఘవేంద్రరావు ప్రకటించారు

## ఆపదలో ఉన్నవారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలి
## ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి



**బాపట్ల నవంబర్16 (లక్ష్యంన్యూస్)**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆర్గనైజేషన్ కార్యదర్శి బత్తుల సురేష్ అన్నారు.కర్లపాలెం మండలం యాజలి గ్రామనికి చెందిన నిరుపేద కూలి లుక్క అంకమ్మ వంట చేసే క్రమంలో గ్యాస్ లీకై మంటలు వ్యాపించడంతో మహిళకు గాయాలు అయ్యాయి.బాధిత మహిళకు ఆదివారం ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు శ్రీరాం సునీల్ మాట్లాడుతూ యాజలి గ్రామానికి చెందిన మహిళకు మంటలు అంటుకుని తీవ్రగాయాలైయని సదరు మహిళకు తమ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేశామన్నారు.బాధిత మహిళకు మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలన్నారు. తమ వంతు సహాయాన్ని అందించామని, తమ సభ్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు,అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,కోశాధికారి జోగి సువర్ణ రాజు,సభ్యులు కోల్లపూడి కుమార్, బొగ్గవరపు శివ, యాశం రాజా రమేష్, నరాలశెట్టి నాగరాజు, సుబ్బారావు,పెద్దమల్లు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాల కతీతంగా కార్తీకమాసంలో అన్నదానం జరగడం హర్షనీయం

**తెనాలి నవంబర్16(లక్ష్యంన్యూస్)**

పట్టణంలోని బాలాజీ రావు పేట ఆర్టీసీ బస్టాండ్ సమీపానగల శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి ఆలయం వద్ద పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని చెరుకూరి రమేష్ బాబు మిత్ర బృందం అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ మూడవ పోలీస్ స్టేషన్ సీఐ సాంబశివరావు,తెదేపా నేత రావి కృష్ణమోహన్ హాజరై అన్నదాన సేవలను ప్రారంభించారు. తొలుత చెరుకూరి రమేష్ బాబు మిత్రబృందం ఆధ్వర్యంలో సిద్ధి విఘ్నేశ్వరునికి ముఖ్య అతిధులు ప్రత్యేక పూజలు చేశారు. ఆ సందర్భంగా చెరుకూరి రమేష్ బాబు మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నుండి సిద్ధి విగ్నేశ్వర స్వామి ఆలయం వద్ద కార్తీక మాసంలో అన్నదాన సేవలను కొనసాగిస్తున్నట్లు చెప్పారు. అన్నదాన సేవలకు సహకరిస్తున్న మిత్రులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. సుమారు 4000 మంది వరకు అన్నదాన సేవలను పొందటం జరుగుతుందని స్పష్టం చేశారు. పట్టణ మూడవ పోలీస్ స్టేషన్ సీఐ సాంబశివరావు మాట్లాడుతూ 12 సంవత్సరాల నుండి పరమ పవిత్ర కార్తీక మాసంలో కుల మతాలకతీతంగా వేల మందికి అన్నదానం చేయడం హర్షనీయమన్నారు. ఆ స్వామివారి దివ్య ఆశీస్సులు రమేష్ బాబు కుటుంబం మిత్రబృందానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రావి కృష్ణమోహన్ మాట్లాడుతూ చెరుకూరి రమేష్ బాబు సేవలు కొనియాడతగినవన్నారు. మిత్ర బృందంతో కలిసి కార్తీకమాసంలో విఘ్నేశ్వరుని ఆలయం వద్ద అన్న సంతర్పణ నిర్వహించటం స్వామికి ప్రీతికరమైన కార్యక్రమం అని తెలిపారు. మాల ధారకులైన స్వాములు సైతం ఈ అన్నదాన సేవలో పాల్గొనడం సంతోషించే విషయమన్నారు.



రమేష్ బాబు కుటుంబ సభ్యులు మిత్రబృందానికి భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఆలయ అర్చకులు సమాధి మల్లికార్జునరావు తీర్థప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ పున్నయ్య, లక్ష్మీనారాయణ గురుస్వామి, చిలక మేస్త్రి, దొండపాటి కోటేశ్వరరావు స్వామి తదితరులు ఉన్నారు.

## విన్నకోట కు దేశం తమ్ముళ్లు సత్కారం...

**మంగలగిరి నవంబర్ 16 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

మంగళగిరి 28వ వార్డు బాపనయ్య నగర్లో అవార్డు టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం ఇటీవల కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన విన్నకోట శ్రీనివాసరావును నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విన్నకోట కు నాయకులు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. నియోజకవర్గంలో కాపు సామాజిక వర్గంతో పాటు, ఇతర వర్గాల ప్రజల్లోకి పార్టీ విధివిధానాలను తీసుకువెళ్లి పార్టీ అభివృద్ధికి, మంత్రి లోకేష్ విజయానికి కృషి చేసిన విన్నకోట సేవలను పార్టీ గుర్తించి డైరెక్టర్ పదవి ఇవ్వటం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించి మంచి పేరు తెచ్చుకొని, ఆయన



భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తురక వీర శేఖరు, తోట కరుణ కుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి కోలా శ్రీనివాసరావు,



టీడీపీ నాయకులు దొడ్డాకుల శ్రీనివాసరావు, గాజుల క్రాంతి కుమార్, పసుపులేటి సదాశివరావు, సుంకర ప్రసాద్, షేక్ రజియా, కోలా వెంకటనారాయణ, తోట శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధానిలో అన్ని బిసి కులాలకు భూములు కేటాయించాలి

- పన్నెండేళ్లయినా రాజధానిపై గెజిట్ ఏది?
- పెట్టుబడుల పేరుతో చంద్రబాబు మాయాజాలం
- రాజధానిలో బిసిలకు వాటా కోసం రాష్ట్రస్థాయి పోరాటానికి సిద్ధం
- త్వరలోనే బిసి సంఘాలు, బిసి పెద్దలతో చర్చా వేదిక
- మంగళగిరి కార్తీక వన మహోత్సవంలో బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ సంచలన వ్యాఖ్యలు

**మంగళగిరి, నవంబర్ 16,(లక్ష్యంన్యూస్).**
రాజధానిలో బిసిల్లోని అన్ని సామాజిక వర్గాలకు భూములు కేటాయించి ఆత్మగౌరవ భవనాలను నిర్మించి ఇవ్వాలని భారత చైతన్య యువజన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మంగళగిరిలో జరిగిన కార్తీక వనమహోత్సవంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న తీవ్ర అన్యాయంపై, ప్రభుత్వాల ద్వంద్వ వైఖరిపై తన గళాన్ని బలంగా వినిపించారు.

**గెజిట్ లేని రాజధాని... ఇది ప్రభుత్వాల వైఫల్యం!**
ఈ సందర్భంగా రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం దాటింది. 12 ఏళ్లు గడుస్తున్నా, ఇంతవరకు మన రాజధానికి ఒక చట్టబద్ధమైన గెజిట్ నోటిఫికేషన్ తీసుకురాకపోవడం గత, ప్రస్తుత పాలకుల చేతకానితనానికి నిలువుటద్దం. రాజధానిపై స్పష్టత ఇవ్వకుండా, పెట్టుబడుల పేరుతో మాయాజాలం సృష్టిస్తూ, ప్రజల భవిష్యత్తుతో, ముఖ్యంగా రాష్ట్రానికి వెన్నెముక అయిన బీసీల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారు," అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

**బీసీల ఆత్మగౌరవాన్ని కాలరాస్తారా?**
"రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు, రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి అడుగడుగునా అన్యాయానికి, అవమానానికి గురవుతున్నారు. వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు.
అందుకే, మా భారత చైతన్య యువజన పార్టీ ఒకటే డిమాండ్ చేస్తోంది. రాజధాని అమరావతిలో, పెత్తందార్లకు కాకుండా, ఈ రాష్ట్రానికి పునాది అయిన బీసీలలోని ప్రతి సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలి. ప్రతి కులానికి వారి సంస్కృతిని, గౌరవాన్ని ప్రతిబింబించేలా ఆత్మగౌరవ భవనాలు, సాంస్కృతిక భవనాలు, మన యువతకు ఉపాధినిచ్చే నైపుణ్య శిక్షణా కేంద్రాలు ప్రభుత్వమే తన సొంత ఖర్చుతో నిర్మించి ఇవ్వాలి. ఇది మేము అడుగుతున్న డిమాండ్ కాదు, ఇది బీసీల హక్కు," అని రామచంద్ర యాదవ్ ఉద్ఘాటించారు.

**హక్కుల కోసం పోరాటానికి సిద్ధం!**
"ఈ అన్యాయాన్ని ఇక చూస్తూ ఊరుకోము. బీసీల హక్కుల సాధన కోసం, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం, త్వరలోనే బీసీవై పార్టీ ఆధ్వర్యంలో, అన్ని బీసీ కుల సంఘాలు, మేధావులు, పెద్దలతో రాష్ట్రస్థాయిలో ఒక భారీ చర్చా వేదికను ఏర్పాటు చేసి, భవిష్యత్ పోరాట కార్యాచరణను ప్రకటిస్తాం. ఇది కేవలం ఒక పార్టీ పోరాటం కాదు, ఇది బీసీలందరి ఉమ్మడి పోరాటం. ఈ పోరాటానికి బీసీలంతా ఏకమై, అండగా నిలవాలి. మీ అందరి పక్షాన, ముందుండి ఈ యుద్ధాన్ని నడిపించే బాధ్యత నేను తీసుకుంటున్నాను," అని రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు.

# ధరణి మహిళ పరపతి సమాఖ్య సంఘం ఎన్నిక

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీసీ సాధికారత సమితి 12వ వార్డు మున్సిపాలిటీ టిడిపి ఇన్చార్జి కన్వీనర్ - శంకర్ రెడ్డి










**ఇచ్చాపురం నవంబర్ 16(లక్ష్యంన్యూస్)**
శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మున్సిపాలిటీ 12 వార్డు పరిధిలో కస్తూరిబాయి స్కూల్ ఆవరణలో ధరణి మహిళా పరపతి సమాఖ్య సంఘం ఎన్నిక నిర్వహించడం జరిగింది.ఈ సంఘం ఎన్నికల్లో రాష్ట్ర బీసీ సాధికర్త సమితి కన్వీనర్ ఇచ్చాపురం మున్సిపాలిటీ 12వ వార్డు టిడిపి ఇన్చార్జి కొండా.శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సంఘానికి ఐదుగురు మహిళా సభ్యులను ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ జమున,వైస్ ప్రెసిడెంట్ జై.లక్ష్మి, సెక్రెటరీ జి. ఈశ్వరి, జాయింట్ సెక్రెటరీలు రేవతి,గోపమ్మ, నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి తోపాటు ఇచ్చాపురం మున్సిపాలిటీ 12వ వార్డు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాలలపై ఎందుకంత చిన్న చూపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు...

- ఎస్సీ వర్గీకరణ రద్దుచేసి జనాభా మేర రిజర్వేషన్ శాతం పెంచాలి..
- మదనపల్లి లో జరిగిన కిడ్నీ రాకెట్ సంఘటనపై ప్రభుత్వం స్పందించాలి..
- మాలమహానాడు మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు యమాల....



**మదనపల్లె, నవంబర్ 16,(లక్ష్యంన్యూస్).**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలపై జరుగుతున్న అరాచకాలు, దాడులు, బహిష్కరణలు జరుగుతున్న పట్టించుకోకపోవడం బాధాకరం అని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యమాల సుదర్శనం ఆవేదన చేశారు. ఆదివారం మదనపల్లి పట్టణంలోని స్థానిక సీఎస్ఐ కమ్యూనిటీ హాల్లో మాల మహానాడు మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ కేంద్రమంత్రి చింత మోహన్, మాలల ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు, మాలల జేఏసీ ప్రధాన కార్యదర్శి పూతలపట్టు ప్రభాకర్, మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకయ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత నేతలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దళిత బహుజనులపై నిత్యం అత్యాచారాలు జరుగున్నాయి.. దేశవ్యాప్తంగా దళిత లు నిత్యం అత్యాచారాలకు, సాంఘిక బహిష్కరణలకు గురవుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. పాలకుల కపట ప్రేమకు గుర్రై దళితులు నిట్టి నిలువుగా చెలిపోవడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల చవితి ప్రేమను చూపిస్తూ నిత్యం అంబేద్కర్ చేస్తూ సోషల్ మీడియాలో వీరత్వం చూపుతున్నారని ఆయన అన్నారు.
మాలలకు సమాజం పట్ల మాల సామాజిక వర్గం పట్ల నిర్లక్ష్యంగా ఉండడంతో దేశవ్యాప్తంగా మాలలపై దాడులు అరాచకాలు జరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ చెప్పినట్లు పే బ్యాక్ టు ది సొసైటీ విషయంలో వీరికి పెట్టడం లేదని మాల నాయకులు ఊరికి ఒక సంఘం వీధి ఒక గ్రూపులుగా విడిపోయాక పోవడంతో దాడులు హత్యలు అనేక సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లతో ప్రజా ప్రతినిధిగా ఉన్న మాల నాయకులు ఎస్సీ వర్గీకరణ విషయంలో నోరు మెదపక పోవడం బాధాకర విషయం అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై ఏ మాల ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో మాట్లాడకపోవడంతో ప్రభుత్వం ఒకే వర్గానికి అనుకూలంగా వర్గీకరణ అమలు చేస్తుంటే ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీ ఎంపీలకు మాల ఉద్యోగ సంఘం నాయకులకు సిగ్గు అనిపించలేదా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఏ ఆర్ అశోక్, కెల్వాతి సుబ్రమణ్యం, హరి, యమలా చంద్రయ్య, వీరనాల మాణిక్యం, చింతపర్తి శివయ్య, నాగార్జున, వెంకటస్వామి,గుండా మనోహర్, మల్లెల మోహన్, పెద్ద పంజాణి సుబ్రమణి వేద మండలాల అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ కిల్లి పోలమ్మ గ్రామదేవత ఉత్సవాలలో పాల్గొన్న - నరేంద్ర చక్రవర్తి



**టెక్కలి నవంబర్ 16 (లక్ష్యంన్యూస్)**
శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం టెక్కలి మేదర వీధిలో శ్రీ శ్రీ శ్రీ కిల్లి పోలమ్మ తల్లి గ్రామదేవత ప్రతిష్ట మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆహ్వానం మేరకు తోటి BJP నాయకులతో కలిసి పాల్గొని ముందుగా గోమాతనీ పూజించి, ఆ తల్లి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం అమల్లో భాగంగానే హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై దాడి

## హిందూపురం ఘటనను తీవ్రంగా ఖండించిన విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర్ చక్రధర్

**నవంబర్ 16 (లక్ష్యంన్యూస్)**
ఈరోజు పీలేరు పట్టణంలో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ విలేకరుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురంలో వైఎస్సార్సీపీ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనను ఆ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్ తీవ్రంగా ఖం డించారు. ఇది వైఎస్సార్సీపీపై దాడి మాత్రమే కాదని, ప్రజా స్వామ్యాన్ని నమ్మే ప్రతి పౌరుడిపై జరిగిన దాడి అని అన్నారు. ఈ మేరకు ఆదివారం సమావేశమై 'హిం దూపురంలో వైఎస్సార్సీపీ కార్యాలయంపై టీడీపీ నేతలు, బాలకృష్ణ అనుచరులు జరిపిన హింసాత్మక దాడి ప్రజాస్వా మ్యంపై నేరుగా జరిగిన దాడి. కార్యాలయాన్ని ధ్వంసం చేయ డం, ఫర్నీచర్ ను పగలగొట్టడం, అద్దాలను విరగ్గొట్టడం, కార్య కర్తలపై దౌర్జన్యం చేయడం వంటి చర్యలు ప్రజాస్వామ్య విలువల పతనాన్ని సూచిస్తున్నాయి. ఈ దాడిపై పోలీసులు ఎలాంటి చర్య తీసుకోకుండా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను చంద్రబాబు నాయకత్వంలో దుర్వినియోగం చేస్తున్నారన్న హెచ్చరికగా దీన్ని భావించాలి. చంద్రబాబు నాయకత్వం మద్ద తుతో టీడీపీ నేతలు, రౌడీ మూకలు హింసాత్మక చర్యల ద్వారా ప్రత్యర్థులను భయపెట్టి, రాజకీయ వ్యతిరేకతను అణచి వేయా లనే ప్రయత్నం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యర్థి పార్టీల ప్రాథ మిక హక్కులను రక్షించలేని ప్రభుత్వానికి పాలన గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు. ప్రజాస్వామ్యాన్ని, రాజకీయ స్వేచ్ఛను నమ్మే ప్రతి పౌరుడిపై ఈ దాడి జరిగినట్లే. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం' అని ఖండించారు .ఈ కార్యక్రమంలో వైయస్సార్ యువజన విభాగం ఉపాధ్యక్షులు పెద్దిరెడ్డి దొరకనాథరెడ్డి , ప్రధాన కార్యదర్శి భువనేశ్వర్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మలతోటి నరేష్, నియోజకవర్గ అధ్యక్షులు లోకనాథం, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు కాలనీ చిన్న, ధనుంజయ రెడ్డి, రెడ్డి తేజ పాల్గొన్నారు.




# కోటబొమ్మాళి క్షేత్రంలో మహా మృత్యుంజయ మహోత్సవం విజయవంతం

## శత్రుభీతి-రుణబాధలకు చెక్ -భక్తుల మనోవాంఛలు తీరాలని సంకల్పం



**టెక్కలి నవంబర్ 16 (లక్ష్యంన్యూస్)**
శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం స్థానిక శ్రీ కొత్తమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో గడచిన మూడు రోజులుగా అఖండ భక్తిశ్రద్ధలతో జరిగిన మహా మృత్యుంజయ యాగం శనివారంతో విశేషంగా ముగిసింది. దేవాదాయశాఖ పరిధిలో వేద పాండిత్యంతో, సంప్రదాయం ఔన్నత్యంతో, అగ్నిగారుడికి హవిస్సులు సమర్పిస్తూ జరిగిన ఈ యాగానికి కోటబొమ్మాళి, పరిసర ప్రాంతాల భక్తులు ఎంతో ఉత్సాహంగా హాజర య్యారు. యాగాధ్వర్యులు సుసరాపు గణపతి శర్మ, అంపోలు రుద్ర కోటేశ్వర శర్మల పర్యవేక్షణలో 30 మంది రుత్విక్‌లు పవిత్ర మంత్రో చ్చారణల మధ్య కుంకుమ పూజలు, ప్రత్యేక హోమాలు నిర్వహించారు.దేశ సుభిక్షం, వ్యాధి–వ్యతిరేక శాంతి, రుణ–శత్రు బాధల నివారణ కోసం ఈ మహాయాగం నిర్వహించినట్టు బ్రహ్మర్శి సుసరాపు గణపతి శర్మ తెలిపారు. ప్రజల సంకల్పాలు సఫలమవ్వాలని, సమర్థ పాలకులకు హనుమంతుని ఆశీర్వాదాలు లభించాలని, భక్తుల జీవనాల్లో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆయన ప్రార్థించారు.ఈ యాగం విజయవంతం కావడానికి అండగా నిలిచిన గ్రామ పెద్దలు బోయిన సోదరులు, తల్లి సోదరులు, కమిటీ చైర్మన్ కోరాడ గోవింద రావు, ఆలయ కార్యనిర్వా హణాధికారి వాకచర్ల రాధా కృష్ణలకు యాగ కమిటీ హృద యపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. భవిష్యత్తులో మరిన్ని విశిష్ట యాగాలు నిర్వ హించేందుకు సంకల్పించా మని బ్రహ్మర్శి గణపతి శర్మ అన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారి రాధాకృష్ణ మౌలిక సదుపాయాలు సక్రమంగా అందజేశారు. అనంతరం పూర్ణాహుతితో యాగం ఘనంగా పూర్తయింది.

# కూటమి పాలనలో వైసిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు నిత్యకృత్యం

## హిందూపురం వైసిపి కార్యాలయంపై టిడిపి నాయకులు దాడి అత్యంత హేయమైన చర్య

**మదనపల్లె, నవంబర్ 16,(లక్ష్యంన్యూస్).**
మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిసార్ అహమ్మద్ ఆదివారం మదనపల్లె మున్సిపాలిటీ 1, 2, 29, 35 వార్డులలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహమ్మద్ మాట్లాడుతూ కూటమి పాలనలో సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చే మెసేజ్ ఇదేనా అని ప్రశ్నించారు. హిందూపురం వైసిపి కార్యాలయంపై దాడి టిడిపి దాడులు, దౌర్జన్యాలకు పరాకాష్ట అన్నారు. నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, సిఎం చంద్రబాబునాయుడు బావమరిది నందమూరి బాలకృష్ణ నియోజకవర్గంలో వైసిపి కార్యాలయంపై దాడి అత్యంత హేయమైన చర్య అని, దీనిని ఖండిస్తున్నామని అన్నారు. ఏ ప్రభుత్వం వున్నా దాడుల సంస్కృతి మంచిది కాదని హితవు పలికారు. వైసిపి పాలనలో నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా పథకాలు వర్తింపజేయడం జరిగిందని గుర్తు చేశారు. రచ్చబండ కార్యక్రమం వైసిపి కోసం కాదని ప్రజల కోసమే అని స్పష్టం చేశారు. పిపిపి విధానంలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే ప్రజలపై భారం పడుతుందని వివరించారు. మెడికల్ కాలేజీలు పిపిపి విధానంలో ఏర్పాటు చేస్తే ప్రజలకు వైద్య దూరం అవుతుందని, పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె వైసిపి పరిశీలకులు అనూష రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, వైస్ చైర్మన్ జింకా చలపతి, వి.ఎస్.రెడ్డి, రేపన ముని, డిష్ రామకృష్ణ రెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులు, ఎస్.వి. రమణ, ఎన్.ఇర్ఫాన్ ఖాన్, శారదా రెడ్డి, ఎస్. రమేష్, రామాంజేయులు, మల్లికార్జున రెడ్డి, మధు, నర్సింహులు, జబివుల్లా, చరణ్, మల్లికార్జున రెడ్డి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# కిడ్నీ రాకెట్ ముఠా పెద్దలను కాపాడే విధంగా ప్రభుత్వ వైఖరి

- సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్

**మదనపల్లె, నవంబర్ 16,(లక్ష్యంన్యూస్).**
రాష్ట్రంలో సంచలనం రేకెత్తించి, మదనపల్లె సర్వజన బోధనాసుపత్రి లోని డయాలసిస్ కేంద్రం, ఎస్బిఐ కాలనీ లోని గ్లోబల్ ఆస్పత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీల రాకెట్ ముఠా పెద్దలను కాపాడే విధంగా ప్రభుత్వ వైఖరి ఉన్నదని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గ్లోబల్ ఆసుపత్రిని సిపిఎం నాయకులు హరిశర్మ తో కలసి సందర్శించిన అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ కిడ్నీ దొంగల చేతిలో కిడ్నీలు పోగొట్టుకున్నది ఎవరు? ఎక్కడివారు? ఆ కిడ్నీలతో లబ్ది పొందింది ఎవరు? ఎక్కడెక్కడి కిడ్నీ ముఠా సంబంధాలు ఉన్నాయి? అన్న విషయాలు తేల్చాలని అందుకోసం జిల్లా సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కిడ్నీ దొంగలను 6 మందిని అరెస్టు చూపిన పోలీసులు ఎందుకు గ్లోబల్ ఆసుపత్రిని సీజ్ చేయలేదని, పోలీసు బందోబస్తీ ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. కిడ్నీ ముఠా వల్ల లబ్ది పొందిన వారి వివరాలను, విచారణ నివేదికను వెల్లడించక పోవడం విడ్డూరం అన్నారు. లక్షల మంది మదిని తొలసేస్తున్న ప్రశ్న. యమున అనే యువతి చనిపోతే మృతదేహాన్ని రెండురోజులు పాటు దాచేసి, గుట్టుచప్పుడు కాకుండా ఆమె స్వగ్రామానికి తరలించే ప్రయత్నంలో కిడ్నీ రాకెట్ ముఠా సభ్యులు మధ్య పంపకాల్లో వచ్చిన విభేదాల కారణంగా కిడ్నీ రాకెట్ వ్యవహారం బట్టబయలైందని గుర్తుచేశారు. కిడ్నీ రాకెట్‌లో కీలక పాత్ర ఉన్న గ్లోబల్ ఆసుపత్రి యాజమాన్యంలోని డాక్టర్ ఆంజనేయులు మినహా అందులో పని చెస్తున్న వైద్య బృందం డాక్టర్ అవినాష్, డాక్టర్ శాశ్వతిలపై ఎలాంటి కేసులు నమోదు చేయక పోవడంలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కిడ్నీ రాకెట్‌లోని మూలాలను గుర్తించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని, బెంగుళూరు వైద్యుడు ఎవరు అనే విషయం తేల్చలేదని, కిడ్నీ రాకెట్‌లో అసలు సిసలైన దొంగల ముఠాను పట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని అన్నారు. పెద్దస్థాయిలో పైరవీలు జరుగుతున్న కారణంగా కేసు నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే గ్లోబల్ ఆసుపత్రి డాక్టర్లను కేసులో చేర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జిల్లా జడ్జి తో విచారణ జరిపించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

సోమవారం 17-11-2025

## బిసి యువ నాయకుడు పామాల రమేష్ కి బత్తలపల్లె ప్రజల హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




**బత్తలపల్లి నవంబర్ 16,(లక్ష్యంన్యూస్)**

వివరాలు,బత్తలపల్లె గ్రామంలో బిసి (బ్యాక్‌వర్డ్ క్లాస్) యువతకు మార్గదర్శిగా నిలుస్తున్న పామాల రమేష్ , సామాజిక సేవ, యువత అభివృద్ధి, గ్రామాభివృద్ధిలో తన పాత్రతో విలక్షణంగా గుర్తింపు పొందారు.పిల్లబడి నుంచి గ్రామస్థాయిలో విద్య, కళా, క్రీడ అభివృద్ధి కోసం ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువతను ప్రోత్సహిస్తూ, విద్యాసంస్థల్లో ఉచితంగా మరియు క్రీడాపరికరాలను ఇవ్వడం, సామాజికంగా వెనుకబడిన వారిని ప్రోత్సహించడం సమాజాభివృద్ధిలో కీలకంగా ఉపయోగపడింది.అలాగే, పామాల రమేష్ గారు ‘బిసి యువ నాయకుడు’గా ఎన్నుకోబడటంతో బత్తలపల్లెతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు ఆశాజ్యోతి అయ్యారు. ప్రజల్లో క్రమశిక్షణ, సంప్రదాయాన్ని కలిగించడమే కాకుండా, ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు అందేలా ప్రజల్ని అధికారులతో సంధానింపజేయడం, సమస్యలను పరిష్కరించడం ఆయన ప్రత్యేకతగా నిలిచి ఉంది.ప్రతి సంవత్సరం ఆయన జన్మదిన వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, యువతకు ఉపాధి మార్గాలను తెలిపే అవగాహన సదస్సులు, సామాజిక కార్యక్రమాలు పామాల రమేష్ నేతృత్వంలో జరుగుతాయి.ప్రధాన విశేషాలుగ్రామ యువతలో పాఠశాల విద్య, క్రీడలు, సాంస్కృతిక అభివృద్ధికి ప్రోత్సాహం,స్థానిక సమస్యల పరిష్కారంలో కృషి, ప్రభుత్వ సేవా పథకాలను తీసుకొచ్చే వ్యక్తిత్వం ప్రతి పండుగ, ముఖ్యంగా జన్మదిన వేడుకల్లో అందరిని కలిపే నాయకత్వ లక్షణాలు,ముగింపుబత్తలపల్లె ప్రజలు, పామాల రమేష్ వంటి యువ నాయకులను తమ ప్రోత్సాహక శక్తిగా భావిస్తున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు పామాల రమేష్ ధర్మవరం నియోజకవర్గం ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## కే ఈ కే వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**కదిరి ,నవంబర్ ,16, (లక్ష్యంన్యూస్)**

కదిరి పట్టణంలోని నిజాం అలీ కాలనీ పరిధిలోని అబూబకర్ మసీద్ ప్రాంగణంలో ఆదివారం, కే ఈ కే వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం డాక్టర్ ,ఏ ఫ్యామిలీకే హాస్పిటల్, వైద్యాధికారి డాక్టర్, టీ,ఎస్, మహమ్మద్ ముస్తఫా వైద్య శిబిరంలో పాల్గొని వైద్య చికిత్సలు అందించారు. కే ఈ కే వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో బిపి షుగర్ థైరాయిడ్ వ్యాధి చర్మవ్యాధి మరియు అన్ని రకముల జరాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కె ఈ కె సంస్థ సిబ్బంది ఏ ఫ్యామిలీ కేర్ హాస్పిటల్ వైద్యులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి, గోయల్ కు, స్వాగతం పలికిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి ఉత్తమ్ రెడ్డి





**కదిరి ,నవంబర్ ,16 ,(లక్ష్యంన్యూస్)**

కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూస్ గోయల్ ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి విచ్చేసి బాబా జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా ఎయిర్ పోర్ట్ లో బిజెపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు ఉత్తం రెడ్డి,ఘన స్వాగతం పలికారు. అనంతరం సత్య సాయి బాబా మహా సమాధిని కేంద్రమంత్రి దర్శించుకున్నారు.

## అటవీశాఖ ఆధ్వర్యంలో కార్తీక వన మహోత్సవం

**కదిరి, నవంబర్ ,16 ,(లక్ష్యంన్యూస్)**

కార్తీక వన మహోత్సవాలలో భాగంగా ఆదివారం అటవీశాఖ ఆధ్వర్యంలో తిమ్మమ్మ మర్రిమాను వద్ద కార్తీక వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా "అడవుల రక్షణ – వన్యప్రాణుల సంరక్షణ" అనే అంశంపై డిగ్రీ కళాశాల విద్యార్థినీలకు ఉపాన్యాసాలు, క్విజ్ పోటీలు నిర్వహించడమైనది. ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి శ్రీ గుర్రప్ప గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారి వారి పుట్టిన రోజున గుర్తుగా ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించాలనని, అలాగే కార్తీక మాసం విశిష్టత , ఉసిరి చెట్టు ప్రాముఖ్యత గురించి వివరంగా తెలపడమైనది. తదుపరి గెలుపొందిన విధ్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేయడమైనది. కార్యక్రమానంతరం అందరికీ భోజన వసతి ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీ ప్రదీప్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు హరిప్రసాద్, బాస్కర్, వెంకటేష్, బ్రహ్మయ్య, శ్రీనివాసులు, నరశింహమూర్తి, రేణుక, రాజేశ్వరి మరియు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీనివాస ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పీలేరులో సర్వైకల్ క్యాన్సర్ (పాప్ స్మియర్ టెస్ట్ స్క్రీనింగ్) మెడికల్ క్యాంపు

**పీలేరు:-నవంబర్ 16: (లక్ష్యంన్యూస్)**

శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా పౌండేషన్ వారి ఆర్థిక సహాయంతో అన్నమయ్య జిల్లా, ఆంధ్రప్రదేశ్ లో సంజీవిని ఉమెన్ హెల్త్ కేర్ పేరిట పీలేరులో సర్వైకల్ క్యాన్సర్ అవగాహన మరియు రక్షణ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం 16 నవంబర్ 2025 నాడు, కాకతీయ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సంజీవని గ్రామీణ స్త్రీ ఆరోగ్య పరిరక్షణ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది.తిరుపతిలోని ప్రముఖ మెడిగో హాస్పిటల్ చెందిన గైనకాలజిస్టుల మరియు తదితర వైద్య నిపుణుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మహిళా గైనకాలజిస్ట్ ల పర్యవేక్షణలో, పాల్గొన్న మహిళలలందరికీ గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. మహిళల్లో సంభవించే వివిధ క్యాన్సర్లపై, అలాగే



సర్వైకల్ క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన ప్రత్యేక శ్రధలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే 50 మంది మహిళలకు ఉచిత పాప్ స్మియర్ టెస్టులు చేశారు.

అలాగే పాల్గొన్న వాళ్లందరికీ ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ప్రోగ్రాం కోఆర్డినేటర్ శశికుమార్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి (జడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు), డా. జిలాని, షబ్బీర్, బాషా, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 126 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న అందరు మహిళలకి ఉపయోగపడేలా ఇంత మంచి ఉచిత వైద్యశిబిరాలు, అందులోనూ ముఖ్యంగా గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు ఉచిత గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయడాన్ని అందరూ మెచ్చుకున్నారు.ఇలాంటి వినూత్నమైన ఆరోగ్య కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ అలాగే ఈ కార్యక్రమాన్ని ఆర్థిక సహకారం అందిస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బలిజలు అందరూ సమిష్టిగా అభివృద్ధి కావాలి

**పీలేరు:-నవంబర్ 16: (లక్ష్యంన్యూస్)**

బలిజలందరూ గత చరిత్రను తెలుసుకొని అవగాహనతో సంబంధాలను మెరుగుపరచుకొని సమిష్టిగా ఎదగాలని బలిజ సంఘం పీలేరు నేతలు పేర్కొన్నారు . ఆదివారం ఉదయం పీలేరులోని కొత్తపేట వద్ద బలిజ సంఘం, పీలేరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీస్తుశకం మూడవ శతాబ్దం నుండి ఆంధ్ర రాష్ట్రంను పరిపాలించిన చోళ రాజుల నుండి విజయనగర మధురై తంజావూరు నాయకరాజుల వరకు సాగిన బలిజ రాజుల పరిపాలనను చరిత్రను అవగాహన చేసుకుని పూర్వవైభవాన్ని పొందుటకు ప్రతి బలిజ ముందుకు రావాలని వారు బలిజలకు దిశా నిర్దేశం చేశారు . కార్తీకమాసం సందర్భంగా శివ కేశవుల కు ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి కార్తీక దీపారాధన సాధించారు బలిజ కుల పెద్దలు బలిజ కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బలిజ సంఘం పీలేరు నాయకులు పోతంశెట్టి రమేష్ , వి రామచంద్ర పసుపులేటి



లక్ష్మీకర, ఎర్రంశెట్టి వెంకటరమణ బాలిశెట్టి మనోహర్ ,నాగిశెట్టి జగన్మోహన్ ,మోకాటి సుబ్బయ్య బోయెల్ల మధు మోకాటి వినయ్ నిమ్మకాయల నాగరాజు బండారు నాగేంద్రప్రసాద్ దూది నరేష్ పీవీ రమణ , కృష్ణకుమారి ,,లక్ష్మి , ఆర్ మనోహర మనోజ్ దూది వెంకటరమణ ,టీవీ9 సుబ్రహ్మణ్యం ,సీనియర్ జర్నలిస్ట్ పూల లోకనాథం, శ్రీనివాసులు ఆత్మకూరు రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు బలిజ పెద్దలు గన్న .ప్రభాకర్ లక్ష్మీ కర, మోకాటి మల్లికార్జున , గాజులు రవికుమార్ పివి రమణ డిష్ పురుషోత్తం , తదితరులు ప్రసంగించి నిర్వాహకులను నిర్వహణ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు పీలేరులోని జనప్రియ మెస్ వెంకటేష్ మంచి భోజనాలు అందించారని తెలిపారు.

## భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి..

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా చేస్తున్నాం జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్

**పుట్టపర్తి, నవంబర్ 16: (లక్ష్యంన్యూస్)**

ఈనెల 19 నుండి 23 వరకు పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా శత జయంతి వేడుకల సందర్భంగా జరిగే కార్యక్రమాలను ప్రజలు భక్తాదులు మరియు పాత్రికేయ సోదరులు తమ వంతు సహకారాలు అందించి వేడుకలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ కోరారు.ఆదివారం ఉదయం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో మీడియా ప్రతినిధులతో పాత్రికేయ సమావేశం నిర్వహించి పలు విషయాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పుట్టపర్తిలో శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు ప్రారంభమైన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో భక్తజనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంతో పాటు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మరియు పోలీసు యంత్రాంగం ద్వారా సమన్వయ సహకారాలతో ప్రభుత్వపరమైన పనులను పూర్తి చేయడం జరుగుతున్నట్లు తెలిపారు. దేశ విదేశాల నుండి వచ్చే భక్తాదులకు అన్ని సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందస్తు చర్యలను తీసుకొని ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు. జయంతి వేడుకల నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ సంపూర్ణ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 19న గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోది రానున్నారని, అలాగే భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హర్యానా మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తదితర ప్రముఖులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ సూత్రప్రాయంగా తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బాబా జన్మదిన వేడుకల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేసిన మంత్రుల బృందం మరియు జిల్లా మంత్రులు ఎమ్మెల్సీ ఎంపీ




ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధుల సూచనలు సలహాలను పాటిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ శాఖల ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని... ముఖ్యంగా త్రాగునీరు, విద్యుత్తు, పారిశుధ్య పనులు, భద్రత ఏర్పాట్లు, పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, ట్రాఫిక్ మళ్లింపులు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టిని సారించి టీంలను ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తాను కూడా క్షేత్రస్థాయిలో లోటుపాట్లను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చర్యలు తీసుకొని పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వేడుకల్లో భాగంగా ప్రజలు భక్తాదులు పాత్రికేయులు కూడా తమ వంతు సహకారాలు సూచనలు అందించి బాబా శత జయంతి వేడుకలను పూర్తిస్థాయిలో జయప్రదం చేయుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధాని పర్యటన సందర్భంగా ఆ రోజున సుమారు లక్ష మంది ప్రజలు భక్తాదులు హాజరు అవుతున్నట్లు అంచనా ఉందని, దీనికై ప్రయాణికుల సౌకర్యం కోసం 200 పైగా బస్సులో ఏర్పాటు చేశామని, అలాగే రైల్వే స్టేషన్ నుంచి బాబా మందిరం వరకు వచ్చే భక్తాదులకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇందుకు నలుదిక్కులా 10 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తాత్కాలికంగా మరుగుదొడ్ల నిర్మాణం, బస్సు స్టాండ్ ల ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఒక ఆధ్యాత్మిక వాతావరణం లో నిత్యం సాయి నామం స్మరణం మైకు సౌండ్ సిస్టం ఏర్పాటు, వివిఐపీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలంతో పాటు రూట్ మ్యాప్ ద్వారా ట్రాఫిక్ మళ్లింపులు, ప్రజలకు భక్తులకు కూడా రూట్ మ్యాప్ ద్వారా పార్కింగ్ ట్రాఫిక్ మార్గాలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

జిల్లాలోని అన్ని మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో 300 దాకా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి సకాలంలో పారిశుధ్య పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ -

సాయి ఆరామంలో వేడుకల సందర్భంగా ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే టోల్ ఫ్రీ నంబర్ 18002335598 ద్వారా ఏవైనా ఇబ్బందులు తగిన సమాచారం తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శ్రీ సత్య సాయి విమానాశ్రయంలో ప్రస్తుతం 2 హెలిప్యాడ్లను ఏర్పాటు చేశామని మరో రెండు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని బాబా శత జయంతోత్సవాల సందర్భంగా సమాచారంఅందించేందుకోసం క్యూ ఆర్ కోడ్ తో కూడిన "SAI 100 యాప్" ఏర్పాటు చేశామని ప్రజలు, భక్తుల "యాప్"ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ యాప్ ద్వారా రోజు వారీగా ప్రశాంతి నిలయం లో జరిగే కార్యక్రమాలు, ఇతర ఈవెంట్లు, పుట్టపర్తి ఆకర్షణలు, భక్తులకు భోజన కౌంటర్ల ఏర్పాటు మరియు వసతి వివరాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, అత్యవసర సేవల సమాచార కేంద్రాలు, ఫిర్యాదులు, కమాండ్ కంట్రోల్ సెంటర్, తాగునీటి పాయింట్లు, పుట్టపర్తి చుట్టూ ఉన్న ప్రదేశాలు, తదితర అంశాల గురించి పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుసుకు నేందుకోసం ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. "SAI 100 యాప్"పై క్లిక్ చేసి ఏ రకమైన సేవ అవసరం అవుతుందనే దానిపై క్లిక్ చేస్తే ఆ రకమైన సమాచారం వెంటనే తెలియజేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలుఉపయోగించుకోవాలని సూచించారు.

రేపటినుండి నవంబర్23 వరకు స్థానిక శిల్పకళారామం లో ఐదు రోజులపాటు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వివిధ కళా సంస్థల ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అఖిల భారత సరస్ బజార్ను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో స్వయం సహాయక సంఘాలు మరియు గ్రామీణ కళాకారుల ద్వారా తయారుచేసిన హస్తకళలు మరియు ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలు, హస్తకళలు, గృహ అలంకరణలో చేనేత ఉత్పత్తులు అమ్మకాల నిమిత్తం స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఇచ్చాపురం మున్సిపాలిటీ 12వ వార్డు సమస్యలపై ధరణి మహిళా పరపతి సమాఖ్య సమావేశం





**ఇచ్చాపురం నవంబరు 16 (లక్ష్యంన్యూస్)**

శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మున్సిపాలిటీ 12వ వార్డు అనేక సమస్యలతో కూడుకుంది ఆ వార్డు మహిళలంతా ఒక్కటై 12 వార్డ్ ఇంచార్జ్ అయిన స్టేట్ బీసీ సాధికారత సమితి కన్వీనర్ కొండా.శంకర్ రెడ్డి కి సమస్యలు తెలియజేశారు,ఈ సమావేశం కస్తూరిబాయి స్కూల్ ఆవరణలో ధరణి మహిళా పరపతి సమాఖ్య సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు, శంకర్ రెడ్డి కి వార్డులో తాగునీరు కొరత, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీలు, కావాలని విజ్ఞప్తి చేశారు, శంకర్ రెడ్డి వెంటనే స్పందిస్తూ స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర విప్ డాక్టర్ బెందాళం.అశోక్ బాబు కి ఫోన్ లో మాట్లాడారు, డాక్టర్ అశోక్ బాబు వెంటనే స్పందిస్తూ ఓపెన్ స్పీకర్ ద్వారా 12వ వార్డు మహిళల సమస్యలు తెలుసుకుని త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు 12వ వార్డు మహిళలంతా కలిసి డాక్టర్ అశోక్ బాబు కి అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో శంకర్ రెడ్డి తో పాటు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO